18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 21 ఫిబ్రవరి 2025 | పేజీలు 14

# బొక్కేస్తున్నారు..

## గోదాముల్లో.. పందికొక్కుల్లా..

**రేషన్ బియ్యం బస్తాలకు కన్నం**

**ప్యాకెట్ కు 2 నుంచి 5 కిలోలు తగ్గుతున్న వైనం**

**తూకం లేకుండానే నేరుగా రేషన్ డీలర్లకు అందజేత**

**కార్డుదారులకు ఇచ్చే బియ్యంలో కోత**



ధర్మవరం మేజర్ న్యూస్: ప్రభుత్వం పేదలకు ప్రతినెల బియ్యం కందిపప్పు, చక్కెర, రాగులు, జొన్నలు ఇతర నిత్యవసర వస్తువులు అందిస్తోంది. అయితే ఆ పేదల బియ్యాన్ని కూడా కొందరు వదలడం లేదు .పౌర సరఫరా గోదా ముల్లో పందికొక్కుల్లా మారి బియ్యం బస్తాలకు కన్నం వేస్తున్నారు. తూకం వేయకుండా రేషన్ డీలర్లకు నేరుగా

మిగతా 2లో

# ప్రతి బాలిక ఓ దుర్గాదేవి!

## బాలిక భవిత కోసమే ఆద్య పరిటాల సునీత

- ఏపీలో తొలిసారి నసనకోట ఎంజెపి లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం
- పలువురు ప్రముఖులు హాజరై విలువైన సందేశం
- ఒక బాలిక తప్పు చేస్తే మొత్తం గ్రామంపై ప్రభావం ఉంటుంది : ట్రైనీ కలెక్టర్ వినూత్న
- బాలికలకు రక్షణగా పోలీసు వ్యవస్థ : జిల్లా ఎస్పీ రత్న
- దురాలోచనతో కన్నెత్తి చూస్తే తాట తీస్తాం : పరిటాల సునీత

Aadhya



**బాలికల రక్షణ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆద్య పేరుతో సరికొత్త కార్యక్రమానికీ శ్రీకారం చుట్టిందని పలువురు ప్రముఖులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం ఏపీలోనే తొలిసారిగా రాప్తాడు నియోజకవర్గం లోని నసనకోట ఎంజేపీ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. గురువారం రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** బాలికల శక్తిని తెలియజేస్తూ సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించే విధంగా రాష్ట్రంలో తొలిసారి శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు ఆద్య అనే కార్యక్రమాన్ని తీసుకురావడం శుభ పరిణామంగా పలువురు భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న, అనంతపురం ట్రైనీ కలెక్టర్ వినూత్న, లాయర్ పరిటాల శైలజ, డీఎస్పీ హేమంత్, డీంఎహెచ్ఓతో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు. ముఖ్యంగా బాలికలు చదువుకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రేమ, వ్యామోహాలు, సోషల్ మీడియా వంటి వాటికి ఆకర్షితులు కాకుండా అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అంతకు మునుపు విద్యార్థినులు ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆద్య అంటే దుర్గా దేవి అని.. ధైర్యం, శక్తి అని అన్నారు. మహిళలు, ముఖ్యంగా బాలికలు ధైర్యంగా సమాజంలో రాణించాలని సూచించారు. నాకు వంటిళ్లు తప్ప వేరే ప్రపంచం లేదని.. ఆ రోజుల్లో నా భర్తను కోల్పోయి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. శవాలను దాటుకుని నామినేషన్ వేసిన రోజులు ఉన్నాయన్నారు. ఆ తర్వాత రాజకీయాల్లో రాణిస్తున్నామని చెప్పారు. ఇలాగే ప్రతి మహిళ ధైర్యంగా అడుగులు ముందుకేయాలని సూచించారు. తల్లిదండ్రుల సహకారంతో రాణించిన ట్రైనీ కలెక్టర్ వినూత్న, పేద కుటుంబం నుంచి వచ్చిన జిల్లా ఎస్పీ రత్నను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నేటి తరంలో టెక్నాలజీ పెరిగిపోయి.. చిన్నవయసులోనే పెడదోవ పడుతున్నారన్నారు. 10వ తరగతి కూడా చదవకుండానే ప్రేమలో పడటం, గర్భం దాల్చడం ఆ తర్వాత మోసం వంటివి నిత్యం చూస్తున్నామన్నారు. అలాంటి వాటిని అరకట్టాలంటే..

03

# సూపర్ రమేష్



**వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో అంతర్జాతీయ అవార్డు**

**సామాజిక, రాజకీయ, వ్యక్తిగత కేటగిరిలో స్థానం**

**ప్రముఖుల చేతుల మీదుగా దుబాయ్‌లో అవార్డు ప్రదానోత్సవం**



**అనంతపురం ప్రతినిధి, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన చిట్లూరి బీసీ రమేష్ గౌడ అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 19న బుధవారం దుబాయ్‌లోని అట్లాటీస్ దిఫాం జుమేరియాలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో బీసీ రమేష్ గౌడ్.. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్ట్స్-లండన్ సంస్థ ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. వివిధ రంగాలలో అసమానమైన ప్రతిభా పాటవాలను కనపరిచే వ్యక్తులను గుర్తించి వారి సేవలను కొనియాడుతూ.. దుబాయ్ కేంద్రంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్-లండన్ సంస్థ ఈ ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డులను అందజేసింది. ఈ ఏడాది విశ్వవ్యాప్తంగా 88 మంది వ్యక్తులు, సంస్థలు చేసిన సేవలను మననం చేసుకుంటూ ఈ అవార్డులకు ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్, అనంతపురం జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ ఒక్కడే

కష్టం విలువ తెలిసినోడు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాడు. సహాయం చేసే గుణమే ఆయన్ను ఒక మంచి వ్యక్తిగా సమాజానికి పరిచయం చేసింది. ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగుల కల్పన, సామాజిక, రాజకీయ, వ్యక్తిగత సేవలతో అందరూ మెచ్చిన వ్యక్తిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు బీసీ రమేష్ గౌడ్. చాలా నిరుపేద కుటుంబం నుండి కష్టంతో అంచలం చెలుగా ఎదిగి ఎందరో ప్రముఖులకు సుపరిచితు డుగా మారిపోయాడు. ప్రస్తుతం అదే ఆయన్ను వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో అంతర్జాతీయ స్థాయి అవార్డు తెచ్చి పెట్టింది.

04




సూర్య
11 Feb 2025 - Page 1
ప్రథమ చికిత్స ముసుగులో
వ్యాపారం

## ప్రథమ చికిత్సాలయాల్లో

# హద్దులు దాటిన వైద్యం

## ప్రజల ప్రాణాలతో చెలగాటం

- ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఎన్నో దారుణాలు
- మోసం.. మోసం.. మోసం కొంతమంది క్లినిక్స్ మాయ
- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న వీరిని వెనకేసుకొస్తున్న అదృశ్య శక్తులు ఎవరు ?
- ఒక నిజం చెప్పటానికి ఇంకా కొన్ని నిజాలు దాస్తున్నారు
- ప్రముఖవైద్యుల పేర్లను కూడా వాడేస్తారు. వారంతా మా వారే నేను ఏమి చెబితే అదే అన్నట్లుగా అందరినీ నమ్మిస్తారు

04

# 9 మంది మట్కా బీటర్లు అరెస్ట్

## రూ.1.82,345ల నగదు స్వాధీనం

### మీడియా సమావేశంలో రూరల్ సీఐ వెంకటరమణ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం లోని గుమ్మగట్ట, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో మట్కా నిర్వహించడంతో పాటు మట్కా రాస్తున్న 9 మంది మట్కా బీటర్లను అరెస్ట్ చేసి, వారివద్ద నుండి రూ. 1,82,345ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ వెంకటరమణ తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రూరల్ పరిధిలో ఎవరైనా మట్కా రాసినా, కంపెనీ నిర్వహించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఎవరైనా మట్కా, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే, తన ఫోన్ నెంబర్ 9440796825 నెంబర్ కు గాని, లేదా 100 నెంబర్ కు గాని సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట, డి.హీరేహాళ్ , బొమ్మనహాళ్, కణేకల్లు ఎస్ఐలు ఈశ్వరయ్య, గురుప్రసాద్ రెడ్డి, నభిరసూల్, నాగమధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్చకులకు నిత్యసురభి స్వయంపాక సమర్పణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో మాఘమాసం సందర్భంగాను ఆలాగే ట్రస్ట్ ఏర్పాటు చేసి ఏడేళ్లు పూర్తి అయినందున అనంతపురంలోని వివిధ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు నిత్యవసర సరుకులను అందించారు. గురువారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో నిర్మలమురళి 12 మంది అర్చక స్వాములకు 19 రకాల నిత్యవసర వస్తువులు నూతన వస్త్రాలు అలాగే దక్షిణ తాంబూలం ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్టు ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 777 కార్యక్రమాల్లో పేద కుటుంబాలకు సహాయం చేశానన్నారు. పేద కుటుంబాలకు నిత్యవసరాలతో పాటు అనారోగ్యానికి ఆర్థిక సహాయం, పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం, పెళ్లిళ్లకు నిత్యవసరాలు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం, ఆశ్రమాల్లో అన్నదానాలు, విద్యార్థుల చదువుకు సాయం, విద్యార్థులకు దుస్తుల పంపిణీ ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేశామన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరింత మందికి సహాయం చేయడానికి కృషి చేస్తామని, ట్రస్ట్ కు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షుడు కవిన్ ఆదిత్య, సత్యాత్మా నంద స్వామి, విష్ణు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యువజన విభాగం అధ్యక్షులు కేశన్న

**కూడేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త వై.విశ్వేశ్వర్ రెడ్డి, మరియు యువనేత ప్రణయ్ రెడ్డి చొరవతో కూడేరు రూరల్ మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షునిగా ఇప్పేరు కేశన్నను బుధవారం రోజున నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కూడేరు మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు ఇప్పేరు బోయ కేశన్న గురువారం రోజున విశ్వేశ్వర్ రెడ్డి స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి ని మరియు యువనేత ప్రణయ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూల గుచ్చాలతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పి ఎస్ అరవకూరు పెద్దన్న, వైస్ ఎంపీపీ దేవా, గోటుకూరు సురేష్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కమ్మూరు సంగప్ప, కూడేరు దేవరాజు, అరవకూరు లోకేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.



# బొక్కేస్తున్నారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

బియ్యం బస్తాలు ఇస్తున్నారు. దీంతో క్వింటాలకు 3 నుంచి 5 కిలోల మేర తక్కువ వస్తున్నాయి విరసి కార్డుదారు లకు కూడా తక్కువ ఇచ్చే పరిస్థితి వచ్చింది ఇలా నెలనెలా 400 నుంచి 500 టన్నుల వరకు బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

### బస్తాలకు కన్నం వేసి పందికొక్కుల్లా బొక్కేస్తూ..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదలకు రేషన్ ద్వారా బియ్యాన్ని అందిస్తోంది. గతంలో ఒక రూపాయికే కిలో బియ్యాన్ని అందిస్తుం డగా కరోనా మొదలైనప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఉచితంగానే ఆ బియ్యా న్ని అందిస్తోంది. ఉచిత బియ్యమే కదా బొక్కేస్తే.. పోలా.. అనుకున్నారో ఏమో కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు ఆ బియ్యం పై పడి పీక్కుతిం టున్నారు. 50 కేజీల ప్యాకెట్లు సరఫరా అవుతుండగా ఒక్కో ప్యాకెట్ నుంచి సరాసరి 2 కిలోల వరకు ఈ లెక్కన సత్యసాయి జిల్లాలో ప్రతినెల 400 నుంచి 500 టన్నుల వరకు పేదల బియ్యం పక్కదారి పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 సరఫరా గోదాములు ఉండగా నుచి సరాసరి 35 నుంచి 40 క్వింటాళ్ల బియ్యం పక్కదారి పడుతున్నట్లు తెలుస్తోం ది. పక్కదారి పట్టిన బియ్యాన్ని స్టోర్ డీలర్లే భరించాల్సిన పరిస్థితి ఏర్పడు తోంది. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 572289 రేషన్ కార్డులు ఉండగా 1367 చౌక దుకాణాలు , 349 ఎండియు వాహనాలు ఉండగా ప్రతినెల 9530 క్వింటాళ్ల బియ్యం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. పక్కదారి పట్టిన బియ్యాన్ని స్టోర్ డీలర్లే భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది తూకాల విషయంలో అధికారులను ప్రశ్నించలేక కార్డు దారులకు తక్కువ తూకాలూ వేసి చేతులు దులుపుకోవడం తో చివరకు లబ్ధిదారులు ఆ నష్టాన్ని బరించాల్సి వస్తోంది. 20 కేజీలు అందాల్సిన లబ్ధిదారులకు తూకాల్లో మోసం చేసి 17 నుంచి 18 కిలోలు మాత్రమే ఇస్తూ పబ్బం గడుపుతున్నారు.

### గోదాముల్లోనే కన్నం..

సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి, ధర్మవరం, హిందూపురం, మడకశిర, పెనుకొండ, రామగిరి, కదిరి,చెన్నేకొత్తపల్లి కి చెందిన తదితర గోదాము లుండగా ఇక్కడ నుంచే రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేస్తుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్క బస్తా 50 కిలోల 660 గ్రాములు



ఉండాలి. 660 గ్రాములు సంచి బరువు పోతుంది. వికరంగా 50 కిలోల బియ్యం కలిగి ఉండాలి నిబంధనల ప్రకారం స్టాక్ పాయింట్లు తోకం వేసి డీలర్లకు అందించాల్సి ఉంటుంది బస్తాల్లో ఒకదానిపై సుమారు మూడు కిలోల తరుగు వస్తుందని డీలర్లు వాపోతున్నారు కార్డుదారులకు బియ్యాన్ని ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యం ఇస్తే దాదాపు 9,500 క్వింటాళ్ల టన్నుల బియ్యం అవసరం అవుతాయి ఒక బస్తాకు సరాసరి 2 1/2 కిలోల తూకం తక్కువ ఇస్తున్నట్లు తెలుస్తోంది. వేర్ ఇస్ వేసుకుంటే ప్రతినెలా 400 నుంచి 500 టన్నులు బొక్కేసి వాటిని బ్లాక్ మార్కెట్ కు తరలించి జేబులు నింపుకుంటున్నట్లు తెలుస్తోంది.

### సొమ్మంతా ఎవరి జేబుల్లోకి?..

రేషన్ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పడుతోంది. కొన్నిచోట్ల లబ్ధిదారులకు చేరకుండానే రేషన్ దుకాణాలు నుంచి బియ్యం మాఫియా చేతుల్లోకి వెళ్తోంది అయితే ఇప్పుడు ఏకంగా గోదాముల నుంచే బియ్యం బస్తాలకు కన్నం వేస్తున్నారు. ప్రతి నెల 400 నుంచి 500 టన్నుల బియ్యాన్ని బొక్కేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం కిలో 20 రూపాయలు చొప్పున ధర అనుకున్న నెలకు దాదాపు 16 నుంచి 23 లక్షల రూపాయల దాకా విలువ చేసే బియ్యం అడ్డదారులు అమ్మేసుకుంటున్నట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ బియ్యం సొమ్మంతా ఎవరి జేబులోకి వెళ్తుంది అన్న చర్చ సాగుతోంది. కొందరు డీలర్లు తమకు తూకం వేసి బియ్యం ఇవ్వాలని అడిగితే మీరంతా సక్రమంగా ఇస్తున్నారా.. అంటూ గోదాం సిబ్బంది బెదిరిస్తున్నట్లు కొందరు డీ లర్లే పేర్కొంటున్నారు. అంతకుమించి ప్రశ్నిస్తే అడుగు అడుగునా ఇబ్బందులు పెడుతూ నానా రభస సృష్టిస్తుండడంతో కిమ్మనని పరిస్థితిలో డీలర్లు ఉన్నారు. ఇప్పటికైనా పై స్థాయిలో పాలకవర్గం చర్యలు తీసుకోకపోతే రేషన్ మాఫియా మరింత పెట్రేగిపోయే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# బీసీ కార్పొరేషన్ రాయితీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

### పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.దాసనాయక్ బ్యాంకు ప్రతినిధులు



**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని బీసీ కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలు కోసం అంతర్జాలంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలోముఖాముఖి నిర్వహించారు. హీరేహాళ్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. దాస నాయక్ ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు డాక్యుమెంట్స్ వెరిఫికేషన్, సంబంధిత దస్త్రాలు పరిశీలించినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి బలరాంరావు, సీనియర్ అసిస్టెంట్ వెంక టేష్, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, టైపిస్ట్ రాఘవన్ పాల్గొన్నారు.

# బడి పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలి

### వజ్రకరూర్ మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడి పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా రుచికరమైన భోజనంతో పాటు, నిర్దేశిత మెనూ పక్కాగా అమలు చేయాలని ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఎస్ మహబూబ్ బాషా కు ఎంఈఓ 2 తిమ్మప్ప సూచించారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల కేంద్రంగా ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ను ఎంఈఓ 2 తిమ్మప్ప గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ అమలులో భాగంగా తయారైన చిత్రాన్నం, టమోటా చట్నీ నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఉడికించిన కోడిగుడ్డును తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని భోజన ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించారు. ఎంఈఓ తిమ్మప్ప మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.80 లక్షలతో నూతన రథం నిర్మాణం

## రథం తయారీకి నీడ ఏర్పాటు

### కరెంటు స్తంభాలు ఇచ్చిన ట్రాన్స్ కో ఏఇ





**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు జోడు లింగాల శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం నందు పూర్వకాలం నుండీ మహా శివరాత్రి పర్వదినం అనంతరం వచ్చే బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. గ్రామంలో ఊరేగింపులు జరుపుకుంటారు. శివపార్వతుల కళ్యాణం తోపాటు స్వామివార్ల ఊరేగింపు జరుపు కునే మూడు రోజుల తిరునాళ్ళకు విగ్రహాలను పాతరథం పైన అర్ధనారీశ్వరులను ఆశీనులను గావించి పాత రథంలో ఊరేగింపు జరిపించేవారు. ఆ రథం శిథిలావ స్థకు చేరుకోగా నూతన రథం తయారికీ దేవాలయం జీర్ణోద్ధారణ కమిటీ పెద్దలు నిర్ణయించు కున్నారు. నీడ ఏర్పాటుకు అవసరమైన స్థంభాలను కరెంటు ఏఈ గౌస్ మొయినుద్దీన్ గ్రామ పెద్దలకు అందజేశారు. అంతేగాక ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామ నివాసి కోకా బాబు కొంత మొత్తం విరాళం ఇచ్చారు. ఇదిలా ఉండగా ఇతర దాతల సహాయం సుమారు 80 లక్షలతో నూతన రథం తయారు పనులను సుమారు రెండు నెలల కాలం నుండి మొదలు పెట్టారు. ప్రస్తుతం వేసవి కాలం మొదలు అవడంతో ఎండలు మండుతున్నాయి. దీంతో రథం తయారీ చేసే కళాకారులకు నీడ ఏర్పాటు చేస్తున్నారు. రథం పనులు మరింత తొందరగా పూర్తి చేసేందుకు నీడ ఏర్పాటు చేసేందుకు గ్రామ పెద్దలు కుసాల నాగరాజు, కుమ్మరి వెంకటరాముడు, అంకె సంగప్ప, సన్నీరప్ప, ఎన్ ఈశ్వరయ్య తదితరులు నడుం బిగించారు. పౌర్ణమి రోజున హంపి రథోత్సవం జరుపుకునే రోజునే కూడేరు శ్రీ సంగమేశ్వరస్వామి రథోత్సవం జరుపుకోవడం ఇక్కడ విశేషం.





# ప్రతి బాలిక ఓ దుర్గాదేవి !

▸▸ మొదటి పేజీ తరువాయి

ముందుగా పిల్లల్లో మార్పు రావాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలికలను అను నిత్యం గమనిస్తుండాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని పాఠశాలకు పంపిస్తున్నాం మా పని అయిపోయిందంటే సరిపోదని.. కచ్చితంగా వారిపై పర్యవేక్షణ ఉండాలన్నారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం సరికాదన్నారు. ఈ వయసులో ఆడపిల్లల్ని పక్కదారి పట్టించే వారు ఉంటారని.. మీరు అందంగా ఉన్నారనో లేదా మరో విధంగానే ఆకర్షించడం, తర్వాత మీ ఫోటోలు బయట పెడుతామని బెదిరించడం వంటివి చేస్తుంటారని.. ఇలాంటి వాటికి భయపడవద్దని ధైర్యంగా మీ ప్రిన్సిపల్ కో, తల్లిదండ్రులకో చెప్పాలన్నారు. ఎంతో మంది రైతులు తమకు పంటలు సరిగా పండకపోయినా.. వారు తిన్నా తినకపోయినా.. మీ చదువు కోసం డబ్బు ఖర్చు చేస్తున్నారని అలాంటి వారికి మోసం చేయడం సరికాదన్నారు. ఇటీవల కాలంలో చిన్న పిల్లలపై 70ఏళ్ల వారు కూడా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని.. చదువుకునే ఆడపిల్లలపై అత్యాచారాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై ఏవో కేసులు పెట్టడం కాదని.. కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవాలని.. అప్పుడే అలాంటివి మరోసారి జరగవన్నారు. పాఠశాలల పిల్లలకు ఇలాంటి అంశాల మీద అవగాహన కల్పించేలా ఆద్య కార్యక్రమాన్ని రూపొందించిన రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్‌ను ఎమ్మెల్యే సునీత అభినందించారు...

### అరచేతిలో అద్భుతాన్ని దుర్వినియోగం చేసుకోవద్దు.. ఎస్పీ రత్న

ప్రతి మహిళా, ప్రతి బాలిక ఒక ఆది పరాశక్తి అని.. వారిలో ఉన్న శక్తి సామర్థ్యాలను బయటకు తీస్తూ.. వారిని మంచి మార్గంలో నడిపించడానికే ఆద్య కార్యక్రమాన్ని తీసుకొచ్చామని జిల్లా ఎస్పీ రత్న అన్నారు. 8వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే వారికి లోకంలో ఏది చూసినా అందంగా కనిపిస్తుందని.. తొందరగా మరొకరికి ఆకర్షితులవుతారన్నారు. ఇలాంటి సమయంలోనే ఏది మంచి ఏది చెడు అన్నది తెలుసుకోవాలన్నారు. మీ జీవితాన్ని, మీ శరీరాన్ని పరాయి వ్యక్తుల పాలు చేయవద్దన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ అనేది అరచేతిలో ఉన్న అద్భుతం అని.. అయితే దీనిని వేరొక మార్గంలో వినియోగిస్తే.. మీకు శాపంగా మారుతుందన్నారు. సెల్ ఫోన్ విజ్ఞానానికి అత్యవసరం కోసం మాత్రమే వాడాలని.. దాని ద్వారా సోషియల్ మీడియాలోకి ప్రవేశించి మీ జీవితాల్ని పక్కదారి పట్టించుకోవద్దన్నారు. బాలికల విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కచ్చితంగా బాధ్యత తీసుకోవాలని.. బాల్యవివాహాలు చేయకూడదని సూచించారు. మీకు ఏ అవసరం వచ్చినా మేము అండగా ఉంటామని ఎస్పీ రత్న స్పష్టం చేశారు...

### ఒక్క బాలిక తప్పు చేస్తే అది ఎంతో మందిపై ప్రభావం చూపిస్తుంది.. ట్రైనీ కలెక్టర్ వినూత్న

ఆద్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రైనీ కలెక్టర్ వినూత్న తన జీవితంలో జరిగిన అంశాలకు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి చక్కగా వివరించారు. మా ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉన్నామని.. త్వరగా పెళ్లి చేయాలని మా తల్లిదండ్రులపై ఒత్తిడి ఉండేదన్నారు. కానీ మా తల్లిదండ్రులు నాపై నమ్మకంతో సివిల్స్ కోసం ఢిల్లీ పంపించారన్నారు. నేను నాలుగు సార్లు వరుసగా విఫలయత్నం చెందానని.. నాపై నాకు నమ్మకం లేని సమయంలో తల్లిదండ్రులు వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు. చివరకు ఐదవ సారి సివిల్స్ సాధించి.. ఐఏఎస్ గా మీ ముందుకొచ్చానన్నారు. నేటి తరంలో పాఠశాలలోని బాత్ రూమ్స్‌లో డెలివరీ అవుతున్న సంఘటనలు తనని కలచి వేస్తున్నాయన్నారు. అసలు ఒక బాలిక అంత వరకు వచ్చిందంటే.. పాఠశాలలో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇలా తెలిసీ తెలియని వయసులో పక్కదారి పడితే జీవితం మొత్తం నాశనం అవుతుందన్నారు. ఆద్య కార్యక్రమంలో మహిళలు, చిన్నపిల్లల గురించి మాట్లాడే అవకాశం రావడం నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చినట్టైందన్నారు.

### ఆడబిడ్డలకు రక్షణగా న్యాయవ్యవస్థ ఉంది : న్యాయవాది పరిటాల శైలజ

ఇటీవల కాలంలో బాలికలు, మహిళలపై లైంగిక దాడులు, వేధింపులు ఎక్కువయ్యాయని.. వీటి నియంత్రణకు ఓ వైపు పోలీస్ శాఖ పని చేస్తోందని.. అదే సమయంలో న్యాయపరంగా కూడా తాము అందుబాటులో ఉంటామని న్యాయవాది పరిటాల శైలజ అన్నారు. పాఠశాల స్థాయి నుంచే అనేక అంశాల మీద అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆద్య లాంటి కార్యక్రమాలు బాలికల భవిష్యత్ కు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. సమాజంలో జరిగే అనేక అంశాల మీద బాలికలకు అవగాహన ఉండాలని.. ముఖ్యంగా నేటి తరంలో జరుగుతున్న నేరాల మీద ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.

## విద్యార్థుల ఆత్మహత్యలపై
# సమగ్ర విచారణకు డిమాండ్

**ఉరవకొండ ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన**




ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో గత మూడు నెలల నుంచి ఐదు మంది విద్యార్థులు కళాశాల ఫీజులు వేధింపులు, ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని, ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించిన కళాశాల యాజమాన్యాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని పట్టణములోని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎ, పి ఎస్ యు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ భీమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నందు, మండల కార్యదర్శి హారున్ రషీద్, పి ఎస్ యు జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ కళాశాలలో గత మూడు నెలల వ్యవధిలో దాదాపు 5మంది విద్యార్థులు మరణించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల బలవన్మరణాలకు కళాశాల యాజమాన్యాల బాధ్యత వహించాలని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని నారాయణ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థి మూడవ అంతస్తు నుంచి దూకి చనిపోతున్న అక్కడే ఉన్న క్లాస్ టీచర్ వారించలేకపోయినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్ఆర్ కళాశాలలో రెండు రోజుల క్రితం రాత్రి స్టడీ అవర్స్ ముగించుకుని రూమ్ కి వెళ్ళిన విద్యార్థి తెల్లారగానే కళాశాల వెనక వైపు తోటలో చెట్టుకు వేలాడుతూ కనిపిస్తుంటే ఒక్కడే ఉన్న వార్డెన్లు, కళాశాల యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఫీజుల పేరుతో వేలకు వేలు వసూలు చేసి విద్యార్థుల బాధ్యతలు గాలికి వదిలేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువులపై ఒత్తిడి ఒకవైపు ఫీజుల ఒత్తిడి మరోవైపు తట్టుకోలేని స్థితిలో విద్యార్థులు ఆత్మహత్యలకు తెగబడుతుంటే ఇంటర్మీడియట్ అధికారులు, వారి బాధ్యతలు విస్మరించి చనిపోయిన విద్యార్థుల గర్భశోకానికి ఖరీదు కడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వంశీ, సాయి, హరీష్, నరసింహ, శివ, చరణ్, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మహిళపై
# వేట కొడవలితో దాడి

**పరిస్థితి విషమం**




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరు లో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద సింగనమల నియోజకవర్గం లోని నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన హేమలత అనే మహిళపై విచక్షణారహితంగా వేట కొడవలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది.. అదే గ్రామానికి చెందిన బాల ఓబులేసు అనే వ్యక్తి ఆమెను వేటాడి వేట కొడవలితో విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచినట్లు స్థానికులు తెలియజేశారు. దీంతో ఆమెకు తీవ్ర రక్త గాయాలు కావడంతో హుటాహుటిన పోలీసులు గమనించి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు.

### సమగ్ర విచారణ చేస్తున్నాం : వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్

నగరంలోని పాతూరు లో ఉన్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో జరిగిన మహిళపై దాడి ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ చేస్తున్నామని వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి బొందలవాడ గ్రామానికి చెందిన కూలీ పనులు చేసుకునే హేమలత అనే మహిళపై వేట కొడవలితో దాడి జరిగిందని ఆయన తెలిపారు. నిందితుడు కోసం గాలింపు చర్యలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు ఆయన తెలియజేశారు. ఈ అంశానికి సంబంధించి సమగ్ర విచారణ జరిపిన తర్వాత పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని సందర్శకుల వసతి కేంద్రం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. చికిత్స కోసం వచ్చిన అతను సందర్శకుల వసతి కేంద్రంలోనే ఉంటూ జీవనం సాగించేవాడని స్థానికులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచినట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యులు సంబంధికులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు.

# సైబర్ నేరాలపై పట్టణ పోలీసులు అవగాహన




తాడిపత్రి మేజర్ న్యూస్ : సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా పట్టణంలో పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ పరిధిలోని పలు కళాశాల పరిధిలో విద్యార్థులకు, బస్టాండ్ ప్రాంగణ పరిధిలో ప్రజలకు సీఐ సాయి ప్రసాద్ తన సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసిన ఎస్ఈడీ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. అత్యాశకు వెళ్లి తెలియని లింకులను ఓపెన్ చేస్తే సైబర్ బారినపడి డబ్బులు మోసపోయే అవకాశం ఉందని తెలిపారు.

## కల్లు తయారీలో
# నిజానిజాలు నిగ్గుతేలేనా?

**దాడులు జరిపిన విజయవాడ టాస్క్ ఫోర్స్ అధికారులు**

**35 గ్రాముల నిషేధిత మత్తు పదార్థం స్వాధీనం**




రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం లో తయారవుతున్న కల్లుస్థావరం పై గురువారం విజయవాడ నుండి వచ్చిన టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాస మూర్తి, స్థానిక ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్ లు దాడులు జరిపారు. ఈ దాడుల్లో నిషేధిత మత్తుపదార్థం( ఆల్ప్రాజోమ్ లేదా క్లోరల్ హైడ్రేట్ రసాయనాలా? అనేది విచారణలో తేలాల్సి ఉంది) 35 గ్రాములు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్ తెలిపారు. కల్లుస్థావరాన్ని సీజ్ చేసి, రంగనాథ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కల్లు తయారీపై సమగ్ర విచారణ చేపట్టి, నిజానిజాలు వెలికి తీస్తామని ఆయన వెల్లడించారు.

### ఎక్సైజ్ అధికారులు లంచాల వైపు మొగ్గు చూపుతారా?

కల్లు తయారీ కేంద్రంలో ఉదయం 11 గంటల నుండి చేసిన దాడుల్లో నిషేధిత మత్తు పదార్థాలు దొరికి, అధికారులు సీజ్ చేసి, రాత్రి 9 గంటలైనా బహిర్గతం కాకుండా, రహస్యంగా ఉంచడం పై బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. కల్తీ కల్లు తయారీలో పట్టుబడిన వ్యక్తిని కాపాడుకోవడంతో పాటు నిషేధిత మత్తు పదార్థం పేరు వెల్లడించకుండా తెలుగుదేశం ముఖ్య నాయకుడితో పాటు స్థానిక ఓ పాత్రికేయుడు మంతనాలు జరిపారని ఆయన ఆరోపించారు. జిల్లా స్థాయి ఎక్సైజ్ మరియు జిల్లా స్థాయి పోలీస్ యంత్రాంగాన్ని టీడీపీకి చెందిన ఆ ముఖ్య నాయకుడు కొనగలడా ? అని ప్రశ్నించారు.

కల్లు డిపోలో హానికరమైన రసాయనాలు సీజ్ చేసిన అధికారులు ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తారా? లేక వాళ్లకు వచ్చే లంచాల వైపు మొగ్గు చూపి, విధి నిర్వహణలో అవినీతికి పాల్పడి పేదల బతుకులు బుగ్గిపాలు చేస్తారా? వేచి చూస్తామని ఆయన అన్నారు. పేదల బతుకులు బుగ్గిపాలు చేస్తే, ఆ దేవుడు మిమ్మల్ని క్షమించడని ఆయన హెచ్చరించారు.




## పివికెకెలో లింగ సమానత్వంపై
# అవగాహన సదస్సు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రుద్రంపేట రోడ్డులోని పివికేకే ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్)లో మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రమేష్ బాబు ఆధ్వర్యంలో లింగ సమానత్వం, సున్నితత్వం అనే అంశం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది డాక్టర్ కే పద్మ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. లింగ సమానత్వం, దీనిపై సామాజిక అవగాహన కల్పించే భాగంగా సమాన హక్కులు వాటిని అవకాశాల కోసం ఎలా వినియోగించుకోవాలి, సమానత్వం కోసం అవసరమైన చట్టాలు మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ఉదాహరణలతో వివరిస్తూ విద్యార్థులను ఆలోచింపజేశారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నేటి యువతను మంచి మార్గంలో నడిపించడానికి చాలా అవసరమని మరియు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత మనసులో ఉన్నటువంటి లింగ భేదాలను పోగొట్టడానికి మరియు అందరూ కలిసి ఒకటిగా జీవితంలో ముందుకు వెళ్లడానికి లింగ సమానత్వం కోసం ఇలాంటి కార్యక్రమాలు చాలా దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ డాక్టర్ ఎ. పావని, సహ కన్వీనర్ వై. మమత, మహిళా సాధికారిక విభాగ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఉత్సవాలకు అందరూ ఆహ్వానితులే.
### -ఆలయ చైర్మన్ రమానందన్



**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే శివరాత్రి పండుగ పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం, బ్రహ్మరథోత్సవం కార్యక్రమాలకు పార్టీలకు వర్గాలకు అతీతంగా స్వయంగా వెళ్లి లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆహ్వానించడం జరిగింది. సందర్భంగా రమానందన్ గురువారం మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ డి .ఇ .రమేష్ కుమార్, టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, జనసేన నాయకులు ఆకుల ఉమేష్, బిజెపి నాయకులు అంజలి, రమేష్ రెడ్డి, పిడి పార్థసారథి, ఆదర్శ్ కుమార్, వైసిపి హిందూపురం ఇంచార్జ్ దీపిక, మాజీ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మధుమతి రెడ్డి తదితరులకు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహామూర్తి, టిడిపి నాయకులు దుర్గ నాని, వైసిపి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.






## ప్రథమ చికిత్సాలయాల్లో
# హద్దులు దాటిన వైద్యం..

**పరిగి మేజర్ న్యూస్:** అంతా బాగుంది.. అయితే 'నేటి దినపత్రిక సూర్య ఎంతో సాహసోపేతంగా' ఫిబ్రవరి 11 2025న ప్రచురించిన ప్రథమ చికిత్స ముసుగులో వ్యాపారం. కథనాల ఎఫెక్ట్ వైద్యశాఖ అధికారులు ఆ వైపుగా దృష్టి పెట్టడంతో అ ప్రథమ చికిత్స ముసుగులో జరుగుతున్న బాగోతం వెలుగులోకి వచ్చింది. మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న వ్యాపారం అట్టర్ ఫ్లాప్ అయింది. ఒకసారి వివరాలను పరిశీలిస్తే పరిగి కోడిగేనహళ్లి పెద్దిరెడ్డిపల్లి బిందునగర్ ప్రథమ చికిత్స కేంద్రాల్లో విస్తీ పోయే నిజాలు బయటపడ్డాయి ఎక్స్పైర్ అయిన టాబ్లెట్స్ చిన్నపిల్లలకు సంబంధించిన మందులు. అబార్షన్స్ కూడా వీళ్లే చేస్తున్నారు అని బలంగా వినిపిస్తున్నాయి అదేవిధంగా ప్రాక్టీస్ చేస్తున్న వైద్యులకు సర్టిఫికెట్ లేకపోవడం. హిందూపురానికి చెందిన క్లినిక్స్ చీటీలు కూడా దర్శనమిస్తున్నాయి, ప్రాక్టీస్ చేస్తున్న ఒక వైద్యునికి మూడు ప్రథమ చికిత్స కేంద్రాలు ఉన్నాయి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు విచ్చలవిడిగా సిరంజిలు సెలైన్లు మందులు నాసిరకంతో మందులను రోగులకు ఇస్తున్నట్లు వైద్యాధికారులు స్వరూప రెడ్డి నవీన తెలిపారు మండల వ్యాప్తంగా ఉన్న ఆర్.ఎం.పి వైద్యులతో సమావేశం





ఏర్పాటు చేసి అందరికీ డిఎంఅండ్ హెచ్ఓ ఆదేశాల మేరకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని పరిగి మండల వ్యాప్తంగా 50 కి పైగా ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాలు పై తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు.

అయితే ప్రథమ చికిత్స కేంద్రంలో ఊహకు అందని ఎన్నో ఘటనలు ఇలాంటి వైద్యం అందించడానికి గల కారణలు.దీనివల్ల ఎంతో మందికి ఏదోఒక సమయంలో రోగులు ఇబ్బంది పడతారు అని తెలిసి చేయటానికి గల కారణాలు వీళ్లను వెనుకేసుకొస్తున్న వీరందరూ నమ్మే ఏకైక వ్యక్తి పవర్ దాచడంలోని అసలు పవర్ ఉంటుంది అని వీళ్ళకి రహస్యంగా సమావేశాలు ఏర్పాటు చేసి చైతన్యం కలిగిస్తున్న వ్యక్తుల వివరాలు ఇందులో ఎవరి పాత్రయంత. కాలం చెల్లిన మందులు సప్లై చేస్తున్న వారి వివరాలు కూడా అతి త్వరలో పాఠకుల ముందుకు తీసుకువస్తాం.

▸▸ మొదటి పేజీ తరువాయి




ఈ అవార్డుకు ఎంపిక కావడం గమనార్హం. బీసీ రమేష్గౌడ్తోపాటు మనదేశం నుంచి కేంద్ర మంత్రి రాందాస్ అథవలి, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈఓ సంతోష్ శుక్లా, దుబాయ్, చైనా, రష్యా, జర్మనీ లాంటి వివిధ దేశాలకు సంబంధించిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ.. రమేష్గౌడ్ రాజకీయ నాయకునిగా ఉంటూ సామాజిక సేవను తనవంతు కర్తవ్యంగా భావించి సేవలందించడం గర్వించ దగ్గ విషయం అన్నారు. నిరుపేదలకు వైద్య సహాయం కోసం ఆర్థిక ఆసరా కల్పించడం, నిరుపేద విద్యార్థులు తమ చదువులను కొనసాగించడానికి వీలుగా వివిధ రూపాలలో ఆర్థిక భరోసా ఇవ్వడం, కులమతాల కతీతంగా వృద్ధాశ్రమాలలో సేవలు అందించడం, కరోనా సమయంలో నిత్యవసర సరుకులు, అన్నం ప్యాకెట్లు అందించడంలో బీసీ రమేష్ గౌడ్ ముందు వరుసలో ఉన్నారని కొనియాడారు. ఈ సామాజిక సేవలకు గుర్తింపుగా వ్యక్తిగత విభాగంలో ఇంటర్నేషనల్ స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. రాజకీయ నాయకుడి కంటే ముందుగా సామాజిక కార్యకర్తగానే రమేష్గౌడ్ ప్రజలకు సేవ చేయడం జీవిత పరమార్థంగా మలుచుకోవడం జరిగిందనీ, ప్రధానంగా నిరుపేదలకు బట్టలు పంపిణీ చేయడం, నిర్భాగ్య రోగులకు మంచి నాణ్యతతో కూడిన మందులను, ఆహార పొట్లాలను అందించడమే కాకుండా.. పూట గడవని నిర్భాగ్యులకు నిత్యావసర సరుకులను అందించి పట్టెడు అన్నంతో ఆకలి తీర్చి తన వ్యక్తిగత ధర్మాన్ని చాటుకోవడం జరుగుతుంది. అదే సమయంలో తన చురుకైన సామాజిక సేవ నిర్ణయాలతో రాజకీయ రంగంలో కూడా బీసీ రమేష్ గౌడ్ తనదైన ముద్ర వేసుకున్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలతో తాను పనిచేసే పార్టీలో యువతను చురుకైన కార్యకర్తలుగా పని చేసే విధంగా తీర్చిదిద్దడంలో మార్గదర్శిగా నిలిచారని.. రాజకీయ రంగంలో బీసీ రమేష్ గౌడ్ సేవలను కొనియా డుతూ.. తాము వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్-లండన్ సంస్థ ప్రదానం చేసే ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. విద్యార్థి దశ నుంచే రాజకీయ నాయకత్వ లక్షణాలను బీసీ రమేష్ గౌడ్ పుణికి పుచ్చుకున్నారని, అదే ఒరవడితో ఒక డైనమిక్ లీడర్గా ఎదిగారన్నారు. అదే సమయంలో సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక కార్యకర్తగా బీసీ రమేష్ గౌడ్ పరితపించే తపన మాటల్లో చెప్పలేనిదని.. అనంతపురం జిల్లాకు చెందిన బీసీ రమేష్ గౌడ్.. అంతర్జాతీయ సంస్థ ప్రశంసలు అందుకున్నారు.

**ఇదిలా ఉండగా..** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్చార్జ్, అనంతపురం జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ సేవలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు అందుకోవడం పట్ల జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రారంభమైన
## బుగ్గ రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు
### -ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం అంకురారోపణతో ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలంకరణలో కనువిందు చేస్తున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలు జేసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. మొదటగా ఆలయ అర్చకులు శంకరయ్య శర్మ, గిరి స్వామి, నందు స్వామి కలిసి ఆలయ ప్రదక్షణ, గణపతి పూజ, పుణ్యావహచన, యాగశాల ప్రవేశం, కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్



రెడ్డి పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఆయనకు అర్చకులు ఘన స్వాగతం పలికారు.ఆయన యోగ శాలలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శివపార్వతులను దర్శించుకున్నారు. అనంతరం ఆయన ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ఉండాలని సూచించారు.



# కౌలు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించండి

**– కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కి వినతి పత్రం**



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** ఏపి కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కి వినతి పత్రం అందించినట్లు కౌలు రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య, జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి నీళ్ళపాల రామకృష్ణలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కౌలు రైతులు ఎక్కువ మంది ఉన్నారని తెలియజేశారు.ఆహార, వాణిజ్య పంటలు కూరగాయల పంటలు పండిస్తున్నదని కౌలు రైతులేనని తెలియజేశారు.వారికి బ్యాంకుల నుండి పంట రుణాలు అందక పోవడంతో వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని పంటలు పండిస్తున్నారని తెలియజేశారు.పంట సాగుదారు హక్కుల చట్టం 2019 ప్రకారం గుర్తింపు కార్డులు పొందిన వారికి ఎటువంటి హామీలు లేకుండానే బ్యాంకుల నుంచి పంట రుణాలు అందించాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బ్యాంకులు కౌలు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు తక్షణమే అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు చిన్నకుళ్ళాయప్ప,రమణ నాయక్ ,ఓబులపతి , బండి గోవిందరాజులు,మునలప్ప, పోతున్న, ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

# బడుగులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

**– రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యుడు రాజమహేంద్రనాథ్**



పామిడి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల ప్రజలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యుడు రాజమహేంద్రనాథ్ సూచించారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్, స్టాండ్ ఆఫ్ ఇండియా, వివిధ పరిశ్రమల నుంచి లబ్ధి చేకూరుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టాల సూర్యనారాయణ, నక్కల రామా జనేయులు, జై భీమ్ రాజేష్, నక్కల నవీన్, ఎర్రిస్వామి, గోపాల్, రాఘవేంద్ర తదిత రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ శాఖలో ఆప్కాస్ విధానాన్ని కొనసాగించాలని వినతి



కదిరి, మేజర్ న్యూస్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం కదిరి మున్సిపల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో 45 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు పని చేస్తున్నారని తెలి పారు. గత ప్రభుత్వం ఆప్కాస్ విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి కాలయాపన చేస్తే ఈ ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తామని మంత్రి మండలిలో తీర్మానం చేయడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు జనార్దన్, బాలకృష్ణ, తిరుపాల్, సూరి, చెన్న కృష్ణ, రామాంజి, నరసింహ మూర్తి, శ్రీనివాసులు సిఐటియు పట్టణ కన్వీనర్ జగన్మోహన్, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులో కొత్త తరహా మోసం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని సోమలదొడ్డి వద్ద ఉన్న విజయలక్ష్మి ( ఇండియన్ ) పెట్రోల్ బంకులో చిప్ అమర్చి రీడింగ్ లను టాంపర్ చేస్తున్న యాజమాన్యం గుట్టు రట్టు చేశారు విజిలెన్స్ అధికారులు. ఒక సంవత్సరంలో 28 లక్షల డీజిల్ అమ్మినట్లు గుర్తించిన అధికారుల. అందులో 2 లక్షల 80 వేల లీటర్ల డీజిల్ ని మిగులుచుకున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం.10 లీటర్ల డీజిల్ లో ఒక లీటర్ మోసం చేస్తున్న యాజమాన్యం.విజిలెన్స్ అధికారులు తనిఖీల్లో బయటపడ్డ చిప్ బాగోతం. ఇలాంటి చిప్ తరహా పెట్రోల్ బంక్ లు జిల్లాల్లో ఇంకా ఉన్నట్లు గుర్తింపు. అన్నిటిపైన తనిఖీ చేస్తాం అంటున్న విజిలెన్స్ డిఎస్పి నాగభూషణం. లీగల్ మెట్రాలజీ అధికారులకు కూడ తెలియకుండా మోసాలు చేస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# నసనకోట గురుకుల పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**– పరిటాల కుటుంబం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది.. ఎమ్మెల్యే పరిటాల సునీత**



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల కుటుంబం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో నూతనంగా నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ ను ట్రైనీ కలెక్టర్ వినూత్న తో కలిసి ప్రారంభించారు. ఇటీవలే నసనకోట గురుకుల పాఠశాలను జూనియర్ కాలేజ్ కు అప్ గ్రేడ్ చేస్తూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సంగతి తెలిసిందే దానికి అనుగుణంగా జూనియర్ కళాశాలకు కెమిస్ట్రీ ల్యాబ్15.58 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ ప్రయోగశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.

**ఎంజేపీలో ఘనంగా సరస్వతీ పూజ**

త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల దృష్ట విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సరస్వతి దేవి అనుగ్రహం కొరకు గురు వారం నసనకోట గురుకుల బాలికలు సరస్వతి పూజ నిర్వహిం చుకున్నారు. ప్రిన్సిపల్ అమీనా బేగం మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సబ్సిడి రుణాల దరఖాస్తుదారుల ధృవపత్రాలు పరిశీలన

**– తొలిరోజు 866 మంది హాజరుకావాల్సి ఉండగా 361 మంది మాత్రమే హాజరు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బీసీ,ఓబీసీ, కమ్మ, కాపు, క్షత్రియ, వైశ్య, కాపు, కుమ్మర శాలివాహన కార్పొరేషన్ల ద్వారా మంజూరైన స్వయం ఉపాధి, జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న ఆయా కులాలకు చెందిన లబ్ధిదారుల ధృవపత్రాలను అనంతపురము ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అధికారులు పరిశీలించారు. ఎంపీడీవో దివాకర్, ఎస్‌బిఐ ఏడిబీ, ఇండియాన్ బ్యాంకు ప్రతినిధులు, ఈవోఆర్డీవో వెంకటనాయుడు, ఏవో శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శులు కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారుల ధృవపత్రాలను పరిశీలన చేసి వివరాలను నమోదు చేసుకున్నారు. తొలి రోజు గురువారం సబ్సిడి రుణాల దరఖాస్తుదారుల ధృవపత్రాల పరిశీలనకు మొత్తం 866 మంది లబ్ధిదారులు హాజరు కావల్సి ఉండగా,361 మంది హాజరయ్యారని, 505 మంది గైర్హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. ఇందులో అనంతపురము ఎస్‌బిఐ ఏడిబి బ్రాంచ్ పరిధిలో 288 మంది లబ్ధిదారులు, ఇండియన్ బ్యాంకు పరిధిలోని 73 మంది ఖాతాదారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. లబ్ధిదారులు భారీగా తరలిరావడం తో ఎంపీడీవో కార్యాలయం కిటకిటలాడింది.

**సబ్సిడి రుణాలు ఇప్పించాలని అధికార పార్టీ నాయకులు చుట్టు తిరుగుతున్న లబ్దిదారులు**

ఐదేళ్ల తరువాత సబ్సిడి రుణాలు మంజూరు కావడంతో మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల్లో ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు అధికార పార్టీ నాయకుల చుట్టు తిరుగుతున్నారు. గ్రామ స్థాయి, మండల స్థాయి అధికార పార్టీ నాయకుల వద్దకు వెళ్లి అనేక ఏళ్లుగా మేము పార్టీ కోసం పనిచేశామని, ఎమ్మెల్యే, యువనేతల దృష్టికి తీసుకెళ్లి మాకు ఎలాగైనా సబ్సిడి రుణాలు ఇప్పించాలని శత విధాలా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఒక్కో గ్రామ పంచాయితీకి కేవలం మూడు, నాలుగు యూనిట్లు మంజూరైతే ధరఖాస్తు చేసుకుంది మాత్రం వందలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అధికార పార్టీ మద్దతు ఉన్న వారే ఎక్కువ ధరఖాస్తు చేసుకున్నారు. అందులో కూడా పోటి మరి ఎక్కువగా ఉండటంతో...ఎంత మందికి రుణాలు ఇప్పించాలో దిక్కుతెలియక... అంతా ఎమ్మెల్యే, యువనేతల చేతుల్లోనే ఉందని.. మా పరిధిలో ఏమిలేదని సమాధానం ధరఖాస్తుదారులకు చెప్పి పంపిస్తున్నట్లు సమాచారం.

# టెన్త్ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి...

**ఎస్ఐ సాగర్**

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల పరిధిలోని బి పప్పూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు హెచ్‌ఎమ్ రాధా శ్రీదేవి తెలియజేశారు.హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ జూటూరు షరీఫ్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్పల ఎస్ఐ సాగర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు వెళ్ళి, మంచి భవిష్యత్తును పొందాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని చదువుతోనే సమా జంలో గౌరవం ఉన్నత స్థానం లభిస్తుందని తెలిపారు.పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇవన్నీ అందజేసిన ఉపాధ్యాయుడు డాక్టర్ జూటూరు షరీఫ్ సేవా తత్పరతను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదినారాయణ, వెంకటనాయుడు, రామన్న, కొండారెడ్డి, రమణారెడ్డి,శశికళ, పవిత్ర, నాగరాజు, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీ వైసిపి ఫ్లోర్ లీడర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎన్నిక



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** హిందూపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయ కర్త దీపికా వేణు రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున హిందూపురం మున్సిపాలిటీ కు ఫ్లోర్ లీడర్ గా 30వ వార్డు కౌన్సిలర్ ఆసిఫుల్లా, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా 24వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రబాబును పార్టీ కౌన్సిలర్ల సమక్షంలో స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సహకరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ధన్యవాదములు తెలిపారు. . ఈ కార్యక్ర మం లో వైసిపి కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజా కార్యక్రమం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూ పురం పురపాలక సంఘము పరిధిలో 23వ వార్డు చిన్న మార్కెట్ నందు ఉన్న బాలికల జూనియర్ కళాశాల లో జరిగిన రెండవ సంవత్సరం విద్యార్థినుల వీడ్కోలు సమావేశం మరియు సరస్వతి పూజా కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, కౌన్సిలర్ ఆయుబ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ, కళాశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# సునీతమ్మ చొరవతోనే ఎం జె పి గురుకుల పాఠశాల అప్ గ్రేడ్

**- శాలువా కపి పుష్పగుచ్చాలు అందజేసిన శుభాకాంక్షలు తెలిపిన దళిత సైన్యం నాయకులు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రామగిరి మండలంలోని నసనకోట ఎంజెపి గురుకుల పాఠశాల ను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవతోనే సాధ్యమైందని దళిత సైన్యం అధ్యక్షుడు ఏపీ ముత్యాలు పేర్కొన్నారు. గురువారం ఆయన దళిత సైన్యం నాయకులతో కలసి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ను కలసి శాలువా కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ముత్యాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీ సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేయడం మైలురాయిగా నిలిచిందని అని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని వారు పేర్కొన్నారు.పాఠశాల అప్ గ్రేడ్ వెనుక ఎమ్మెల్యే పరిటాల సునీత విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని వారు పేర్కొన్నారు.పాఠశాల అప్ గ్రేడ్ వెనుక ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నిరంతర కృషి ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. గతంలోనేఆమె ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఇతర ఉన్నతాధికారులతో చర్చలు జరిపారని గుర్తు చేసుకున్నారు. ఎంఎల్ఏ పరిటాల సునీతమ్మ పట్టుదల కృషి కి ఈ ప్రాంతపు ప్రజానీకం తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నారని ఏపీ ముత్యాలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల లోపె అభివృద్ధి కి బాటలు వేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవెంకటాపురం ముఖేష్, దళిత సైన్యం ఉమ్మడియూత్ ప్రెసిడెంట్ తిమ్మాపురం నాగరాజు, రాప్తాడు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు, దళిత సైన్యం రామగిరి మండల కమిటీ సభ్యులు ఎట్టి నారాయణ, వెంకటేష్, నాగప్ప రామన్న, ఓబులపతి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మన ధర్మవరం - మన స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పర్యావరణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు పిలుపునిచ్చారు. ధర్మవరం కాలేజ్ సర్కిల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 'మన ధర్మవరం - మన స్వచ్ఛ సంకల్పం' కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ ఇవాల్టి ఈ శుభ్రత కార్యక్రమంలో చట్టపరమైన రీతిలో మేము చెత్తను తరలించి, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నాం" అని వివరించారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయి పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడానికి తమ వంతు సహాయాన్ని అందించాలని హరీశ్ బాబు విజ్ఞప్తి చేశారు. తద్వారా, మన సమాజం సుసంపన్నంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛభారత అభియానాన్ని ప్రోత్సహించేందుకు, ప్రతి వ్యక్తి కూడా స్వచ్ఛత ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, సాకే ఓబులేసు, జూటూరు వెంకటేష్, నబి రసూల్, సుద్దాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఖాతాల్లో నగదు జమ చేయండి - డిఏం

**గుత్తి, మేజర్ న్యూస్ :** రైతుల నుండి కొనుగోలు చేసిన కందులకు నగదును తక్షణమే రైతుల ఖాతల్లోకి జమ చేయాలని జిల్లా వ్యవసాయ ఆధికారిని ఉమామహేశ్వరమ్మ మార్కెఫేడ్ ఏజెన్సీ ని ఆదేశించారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డు నందు కంది కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ ఆధికారిని సందర్శించారు. ఈ సందర్భంగా కంది కొనుగోలు పక్రియను పరిశీలించి. అక్కడ రైతులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కందులు కొనుగోలు చేసి 15రోజుల అయినప్పటికీ మాకు డబ్బులు జమ కాలేదని రైతులు ఆమె దృష్టికి తీసుకేళ్లాగా ఆమె స్పదించి కంది కొనుగోలు రైతులకు వేంటనే నగదును జమ అయ్యోలా చర్యలు మార్కెఫేడ్ ఏజెన్సీ వారికి తెలిపారు. అనంతరం రోజు వారి కందుల కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా విత్తన, ఏరువులు పరిక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. వీటితో పాటు సలహాలు సూచనలు తేలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వెంకటరాముడు, సాంకేతిక వ్యవసాయ ఆధికారి వెంకట కుమార్, కృష్ణభగవన్ తో తదితరులు పాల్గొన్నారు.



# ఆమిద్యాలలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో గురువారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. డి ఎల్ డి ఏ జిల్లా కార్యనిర్వాహణాధికారి డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ 90 శాతం ఖచ్చితత్వం తో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భాధారణ చేయు పథకం ప్రాచుర్య నిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామంలో అన్ని పశువులను పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేయి దూడలను పొందే ఈ లింగ నిర్ధారిత వీర్యం సూదులను ప్రభుత్వం సరపరా చేస్తున్నట్లు గుర్తు చేశారు. అందులో విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్ పార్కర్, వంటి బ్రీడ్ లను ఎంపిక చేసుకునే అవకాశం ఉండడం, పుట్టేది పేయి దూడ కనుక ఈత సమయంలో ఆవుకు కష్టం లేకుండా వెసులుబాటుగా ఉంటుందన్నారు. పుట్టే పేయి దూడ చూడి నిలిస్తే 20 శాతం అధిక పాల నిచ్చే శక్తి కలిగి ఉండుట అనువైన ప్రత్యేక లాభదాయకమని సూచించారు. పశువులలో చూడి నిర్ధారణ, తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా యదకు రానివి లాంటివి సుమారు 44 పశువులకు గర్భకోశ వ్యాధుల, గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. పాడి పశువులలో మంచి కట్టు శాతం రావటానికి ఆఖరు దశలో ఉన్నప్పుడు కృత్రిమ గర్భధారణ చేయిస్తే మాత్రమే చూడి నిలుస్తుందన్న విషయం నిర్ధారణ అవుతుందన్నారు. సుమారు10 - 15 ఏద లక్షణాలు ఉన్నప్పటికీ 2,3 చూపినా ఆపశువు ఎదలో ఉందని రైతు తెలుసుకోగలగడం, స్థానికంగా విరివిగా లభ్యమవుతున్న సుబాబుల్ ఆకు వాడకం, ఈత తరువాత మూడు నెలల లోపే కృత్రిమ గర్భాధారణ చేయించడం, గర్భకోశ వ్యాధులతో ఉన్న వాటిని, ఏద లక్షణాల పశువులను, చూడి పశువులను చూపించి తగు జాగ్రత్తలు, నివారణ ఉపాయాలు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య, ఎల్ఎస్ఏఎస్ రామాంజనేయులు, సిరాజుద్దీన్, ఏహెచ్ఏఎస్. రవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు





**ధర్మవరం మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్యాలయంలో స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలను 15 మందిబ్యాంకు అధికారులు గురువారం నిర్వహిం చారు. మున్సిపాలిటీకి వివిధ కార్పొరేషక్కింద స్వయం ఉపాధి రుణాల కోసం 1900 మంది దరఖాస్తులు చేసుకున్నారని కమిషనర్ ప్రమోద్కుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 1172 మంది హాజరయ్యారని ఆయన తెలి పారు. విద్యార్హత, కులధృవీకరణపత్రాలు, బర్త్ సర్టిపికెట్ ఇతర పత్రాలను పరిశీలించారు. కాగా రాజకీయ నాయకుల సిఫారస్సులు ఉన్న వారినే బ్యాంకు అధికారులు చేశారు, కేవలం ఇంటర్వ్యూలు మొక్కుబడిగా చేశారని ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

# అసభ్యకరమైన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు



**ధర్మవరం మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కుటుం బ సభ్యులపై అసభ్య కరమైన పోస్టులు పెట్టిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు గురు వారం వైసీపీ నాయకులు పిర్యాదు. చేశారు.రాజకీయాలకు సంబంధం లేకుండా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అమ్మాయిలపై అసభ్యకరంగా ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సీఐ ను వారు కోరారు. సీఐని కలిసిన వారిలో న్యాయవాది ఫకృద్దీన్, వైసీపీ నాయకులు గుర్రంశ్రీనివాసరెడ్డి, మాసపల్లి సాయికుమార్, చందమూరినారాయణరెడ్డి, గజ్జల శివ, చాంద్ బాషా, చౌడప్ప పాల్గొన్నారు.

# నెట్ వర్క్ సేవలు పునరుద్ధరించండి

**-నెల రోజులుగా పనిచేయని ఫోన్లు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో నెలకొన్న జియో, బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సమస్యపై నెట్వర్క్ వినియోగ దారులు గోండ్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. జియో సంస్థ ధరలు పెంచిన తాము అలవాటు పడి అలాగే ఉపయోగిస్తున్నామని అయితే గత నెల రోజులుగా జియో తోపాటు బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సక్రమంగా పనిచేయడం లేదని ఫోన్లు చేసిన వినపడటం లేదని, ఆన్లైన్ సేవలు కూడా పనిచేయలేదని, కస్టమర్ కేర్ కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన స్పందించడం లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని, తహసిల్దార్ మారుతి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బంది అశోక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామయ్య, మధుసూదన్ రెడ్డి రుషబ దేవుడు, సమరసింహా రెడ్డి, నీలే రంగా రెడ్డి, ల్యాబ్ రామకృష్ణ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# శివ స్వాములకు అన్నదానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గీతా నగర్ విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున, హెచ్ఎం కృష్ణవేణి, సాయి కుసుమ, సాయి దీపక్, గురువారం శివ మాలలు ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని వారి కుటుంబాన్ని చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అనే శివ స్వాములు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పోలేపల్లి హనుమంతు, పామిశెట్టి సురేంద్ర, శివ మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ పాఠశాలలో,కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులకు నిర్వహించిన కంటి పరీక్షలు ఆధారంగా కంటి లోపాలున్న 25 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. పాఠశాలలోని వంటశాలను పరిశీలించామని, విద్యార్థులకు అందించే భోజనంను,వంట పాత్రలను తనిఖీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రసాద్, జిల్లా ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ విజయలక్ష్మి,కెజిబివి ప్రిన్సిపాల్ గీతా రాణి, సూపర్వైజర్ అశ్వర్థ నారాయణ,ఎఎన్ యం శైలజా, హెల్త్ ప్రొవైడర్ దివ్య భారతి , సిబ్బంది ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణతోనే సంపద సృష్టి – డీపీఓ



పామిడి, మేజర్ న్యూస్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎంత చెత్తను సేకరిస్తే అంత సంపదను సృష్టించవచ్చునని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయడు పేర్కొన్నారు. మండలంలోని నీలూరు గ్రామంలో నిర్మించిన చెత్త నుండి స%శీ% పద తయారీ కేంద్రంను గురువారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేపట్టారు. క్లాప్ మిత్రాలు ప్రతి రోజూ చెత్త బండికి మైక్ అమర్చుకొని స్వచ్ఛతపై ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు. ప్రతి సంపద కేంద్రాలలో వానపాముల ద్వారా వర్మీ కం పోస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ రాజేంద్ర కృష్ణ కుమార్, పంచాయతీ కార్యదర్శి షామీర్, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు

# భూమి ఉన్న ప్రతి రైతుకు భూ కార్డు



అగళి మేజర్ న్యూస్: మండలంలోని రైతు సోదరులందరూ తప్పకుండా రైతు సేవ కేంద్రం అధికారిని సంప్రదించి రైతు యూనిక్ ఐడి నంబర్ ను పొందాలని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు.. దీని ద్వారా ప్రభుత్వం నుండి వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే పథకాలు సబ్సిడీ వంటి తదితరులు రావాలంటే ప్రతి రైతు కచ్చితంగా యూనిక్ ఐడి నంబర్ తో భూమికార్డు ఉండా లని తెలిపారు ఒక రైతుకు వివిధ పంచాయతీలలో ఎన్ని చోట్ల భూమి ఉన్న భూమి ఉన్న, ఏదైనా ఒక రైతు సేవ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు గ్రామస్థాయి అధికారులు అందరూ ప్రతి రైతుకు అవగాహన కల్పించి గ్రామాలలో దండోరా వేయించి త్వరితగతిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పించాలని మండల వ్యవసాధికారి శేఖర్ నాయక్ తెలిపారు.

# సుందరయ్య కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించండి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :పట్టణ సమీపంలోని హిందూపురం రోడ్డు గట్లు వద్ద గల సుందరయ్య కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏడీఏ షాజహాన్ కు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గత పది సంవత్సరాల క్రితం కదిరి పట్టణంలోని 250 మంది పేదలకు గట్ల దగ్గర ఇంటి స్థలాలు మంజూరు చేశారన్నారు. అప్పట్లో మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతాన్ని సుంద రయ్య కాలనీగా గుర్తించి మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారని కానీ ఇప్పటి వరకు సౌకర్యాలు కల్పించలే దన్నారు. కనీసం విద్యుత్ సౌకర్యమైన కల్పించమని కోరుతూ అనేకసార్లు మున్సిపల్ అధికారులకు, ట్రాన్స్కో అధికారులకు వినతి పత్రాలు అందించిన ఫలితం లేదన్నారు. ఇప్పటి కైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సుందరయ్య కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఎల్.నరసింహులు నాయకులు బాబ్జాన్, రామ్మోహన్, శాంతాబాయి, హేమ, జయశ్రీ, ఫాజిల్, సుధాకర్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు విద్యను బోధించిన ఎమ్మెల్యే

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ కేంద్రంలోని ఆశ్రమ గురుకుల పాఠశాలను పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు పల్లె సింధూర రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పుట్టపర్తి నుంచి ఆమడగూరుకు తెదేపా నాయకులు గృహప్రవేశానికి వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో నల్లమాడలో గురుకుల పాఠశాలను గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అక్కడ విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆశ్రమ గురుకుల పాఠశాలలో విద్యా ర్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం భోజన వసతి విషయాలను అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులకు వసతి గృహంలో అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు వడ్డించారు. అంతకుముందు విద్యార్థులకు మనిషి జీర్ణాశయం ప్రక్రియపై విధానం పై వాక్యాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బోధిం చారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు భోజనం చేయడానికి డైనింగ్ హాల్ వసతి లేదని డైనింగ్ హాల్ మంజూరు చేయాలని ప్రధాన ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కోరారు. తప్పకుండా నిర్మింప చేయడానికి కృషి చేస్తానని



హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నల్లమాడ టిడిపి కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, అరవింద్ బాబు, మస్తాన్ , హరి, మహేందర్ నాయక్ , రవికుమార్ పాల్గొ న్నారు.

# విద్యుత్ లైన్‌మెన్ నిర్వాకం.. నష్టపోయిన రైతాంగం..

**గుమ్మగట్ట (రాయదుర్గం), మేజర్ న్యూస్:** విద్యుత్ లైన్ మెన్ శ్రీరాములు నిర్వాకంతో పంట ఎండబెట్టుకుని రైతాంగం నష్టపోయిన ఘటన గుమ్మగట్ట మండలం రంగచేడు గ్రామంలో చోటుచేసుకుంది. రంగచేడు గ్రామానికి చెందిన కాలువ మారన్న , లక్ష్మణ్ణ లు బోరుబావి కింద పంటలను సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సంబందిత లైన్ మెన్ ఆ రైతుల పరిధిలో గల ట్రాన్స్ ఫార్మర్ కు గల హెడ్ ఫీజును తొలగించి విద్యుత్ సరఫరాను నిలిపియడంతో పంటలు ఎండిపో యాయని ఇద్దరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే నెంబర్ 80, 817 భూమిలో వరి మరియు మొక్కజొన్న పంటలు సాగు చేశారు. విద్యుత్ బకాయి చెల్లించలేదని విద్యుత్ శాఖ లైన్ మెన్ విద్యు త్ సరాఫరా నిలిపివేశాడు. మారెన్న తాను రూ. 3 వేల విద్యుత్ బకాయి పడ్డాడు. అయితే అందులో సగం బిల్లు చెల్లించమని రూ. 1500 లు లైన్మెన్ కు ఇచ్చినప్పటికీ బిల్లు కట్టకుండా కాలయాపన చేసి, తాము పొలంలో లేని సమయంలో హెడ్ ఫీజులను తొలగిం చడంతో, వేసిన పంట పూర్తిగా ఎండిపోయిందని రైతులు ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ మేరకు బకాయి పడ్డ మొత్తం విద్యుత్ ఫీజును గురువారం చెల్లించానన్నాడు. విద్యుత్ లైన్ మెన్ నిర్లక్ష్యం వల్ల పూర్తిస్థాయిలో పంటలు ఎండిపోయాయని , జరిగిన పంట నష్టానికి ఎవరు బాధ్యులని? వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని రైతులు మారన్న , లక్ష్మన్న లు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరారు.

# పిఎండిఎస్ పంటలతో నేలకు సారం



మడకశిర, మెజార్ న్యూస్ : సత్య సాయి జిల్లా డీపీఎం లక్ష్మా నాయక్, డివిజన్ ఇంచార్జి రమేష్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని ఆమిదాల గొంది గ్రామం లో మంజునాథ్ అనే రైతు మూడు ఎకరాల మామిడి పంటలో నవధాన్యాలైన కంది, అలసంద, అనుములు, సజ్జ, ఆముదం తో పాటు ఇరవై ఐదు రకాలా జీవ వైవిధ్య విత్తనాలను ఘన జీవామృతం తో కలిపి రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విత్తనాలను విత్తారు. ఈ సందర్బంగా డివిజన్ ఇంచార్జి రమేష్ మాట్లాడుతూ, రైతులు రు తువులకు ముందు నవధాన్యాల విత్తనాలను ఘన జీవామృతం తో కలిపి విత్తడం ధ్వారా పంట దిగుబడి పెరుగుతుందని, అదేవిధంగా నేల లో సారం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ఇంచార్జి రమేష్, ఆమిదాల గొంది యూనిట్ ఇంచార్జి మంజు నాథ్, భక్తరాహల్లి యూనిట్ ఇంచార్జ్ రమేష్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, హెల్త్ అండ్ న్యూట్రిషన్ అధికారి జ్యోతి, కమ్యూనికేషన్ అధికారిణి కీర్తన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య



లేపాక్షి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు రామాంజినేయులు (26)ఉరి వేసుకుని మృతి చెందినట్లు ఎస్సై నరేంద్ర తెలియ జేశారు. తనకు వివాహం చేయాలని, లేదంటే తాను ఆత్యహత్య చేసుకుంటానని కుటుంబ సభ్యులతో రోజు గొడవ పడేవాడని ఆయన తెలి పారు . గురువారం ఉదయం ఇంటిలో ఉన్న తాడు ను తీసుకుని లేపాక్షి చెరువు కట్ట మీద వున్న చింతచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని , శవ పరీక్షల నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# పి బ్యాడిగెరలో నాలుగు రోజులు ప్రత్యేక మొబైల్ ఆధార్ అప్డేట్ క్యాంపులు



అగళి మేజర్ న్యూస్: గ్రామ వార్డు సచివాలయ శాఖ విజయవాడ వారి ఉత్తర్వు ల మేరకు మండల పరిధిలోని పి బ్యాడిగెర పంచాయతీ పాఠశాల పరిధిలో తేదీ 24.2 2025 సోమవారం నుండి 28.2.2025 శుక్రవారం వరకు ఆధార్ అప్డేట్ కొరకు ప్రత్యేకమైన మొబైల్ ఆధార్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యాదవేంద్ర తెలిపారు. సచివాలయ పరిధి నందు గల గ్రామపంచాయతీ కార్యదర్శి , మండల విద్యాధికారులు 1,2 , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పి బాడిగెర గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన విద్యార్థులకు , గ్రామ ప్రజలకు ఆధార్ అప్డేట్ చేసుకోవాలన్నారు. ఆధార అప్డేట్ కు ప్రజలు,పాఠశాల విద్యార్థులు ఉదయం 9 గంటలకే ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేటట్లు చూడాలని ఎంపీడీవో యాద వేంద్ర తెలిపారు.

# సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సబ్సిడీ రుణాల మంజూరు ఇంటర్వ్యూలో 183 మంది ధరఖాస్తు దారులు హాజరైనట్లు ఎంపీడీఓ కొండన్న తెలిపారు. బీసీ కార్పొరేషన్ రుణమేళాలో మొత్తం 46 యూనిట్లకు ధరఖాస్తులు ఆహ్వానించగా, మొత్తం 294 ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందులో 183 మంది ధరఖాస్తు దారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఆయన తెలిపారు.



# విద్యార్థులకు వడ్డించే ఆహారంలో నాణ్యత తగ్గితే చర్యలు తప్పవు..

## – హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ఆరా తీసిన ఆర్డీఓ ఆనంద్ కుమార్

**లేపాక్షి,మేజర్ న్యూస్:** లేపాక్షిలోని కంచి సముద్రం రోడ్డు లో ఉన్న బీసీ హాస్టల్ ను గురువారం ఆకస్మికంగా ఆర్డీవో ఆనంద్ కుమార్ తనిఖీ చేశారు. హాస్టల్ లో వంటగది, పరిసరాలు, వంట సరుకులు ఆర్డీవో పరిశీలించారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో చర్చించారు. మెనూ ప్రకారం భోజనం, రుచికరంగా వంటను తయారు చేస్తున్నారా, కడుపు నిండా భోజనం పెడుతున్నారా అనే వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆర్డీఓ భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిధిలావస్థలో వున్న గదుల్లోనే హాస్టల్ నిర్వహిస్తున్నా రు. పక్కా భవనం ఎక్కడాఅని వార్డెన్ ఓబుళ రెడ్డిని అడిగి తెలుసు కున్నారు. బాత్ రూమ్ ఉన్నాయా అని ప్రశ్నించగా పాఠశాల ఆవరణంలో ఉన్న వాటిని వాడుకుంటున్నట్లు వార్డెన్ సమాధానం ఇచ్చారు. అయితే పాత హాస్టల్ భవనంలోకి వెళ్లి పరిసరాలతో పాటు తదితర సౌకర్యాలపై కలియతిరిగారు. హాస్టల్ భవనంలో సౌకర్యాల కల్పనకు డైరెక్టరేట్ నుండి సుమారు



రూ. 12 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, వాటిని టెండర్లు పిలవ లేదా అని ప్రశ్నించారు. ఈ విషయంపై ఏబిసి డబ్ల్యూ ఓ సుబ్బరాయుడు తో ఫోన్లో సంప్రందించగా టెండర్లు పూర్తి అయ్యాయని, మైనర్ రిపేరిలు పనులు చేపట్టడానికి ప్రభుత్వంకు నివేదికను పంపినట్టు ఆర్డిఓకు ఆయన సమాధానం ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తో మాట్లాడిన ఆర్డీవో హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందం చేసే మెనూ సమాచారం లేకుండా పాఠశాలలను తనిఖీ చేసి లోటుపాట్లు ఉంటే తమకు నివేదిక పంపాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం.. అవినీతిమయం!

## – పైసలు ఇవ్వనిదే... ఫైలు కదలని వైనం

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : అవినీతికి తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తామని సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీతో కూడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ కొందరు అధికారుల తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా ఉంది. శ్రీ సత్య సాయి జిల్లా రిజిస్టర్ కార్యాలయానికి సమస్యలతో వచ్చే వారికీ కొత్త సమస్య ఎదురవుతోంది. పేదవారి పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. నెలల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతూ విసిగిపోతున్నారు. పుట్టపర్తి ప్రశాంతి గ్రామం జానకిరామయ్య కాలనీలో ఉన్న జిల్లా రిజిస్ట్రర్ కార్యాలయంలో పని జరగాలంటే డబ్బు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో ఓ వ్యక్తి జిల్లా రిజిస్ట్రర్ కు, జిల్లాలోని సబ్ రిజిస్టర్లకు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేస్తూ జిల్లా రిజిస్ట్రర్ కు చేరవేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ నుంచి ఎటువంటి మామూల్లు అందడం లేదని అక్కడ నుంచి వచ్చిన ఫైల్లను జిల్లా సబ్ రిజిస్టర్ పరిశీలించడమే మానేసిందని బాధితులు వాపోయారు. చుక్కల భూముల మార్పులు, డాక్యుమెంట్ రీ-స్కానింగ్, ఈసీల సమస్యలు, సర్టిఫైడ్ కాపీల సమస్యలు, ఆర్ఎన్ఐ అప్రూవల్స్, సొసైటీ, ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ ల అప్రూవల్స్, మార్ట్ గేజ్ కి సంబంధించిన ఎటువంటి




సమస్యతో బాధితులు వచ్చినా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. లేదంటే నెలల తరబడి తిరగాల్సి వస్తోందని బాధితులు వాపోయారు. ఇదంతా జిల్లా సబ్ రిజిస్టర్ కనుసన్నల్లో జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపడితే ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా ఉంటుందని బాధితులు వాపోయారు.

**దేరా దాటాలంటే.. ముడుపులు చెల్లించాలి**

జిల్లా సబ్ రిజిస్టర్ ఉంటున్న గదికి ఓ దేరా ఏర్పాటు చేసారు. బాధితులు సమస్య చెప్పుకుందామని జిల్లా రిజిస్టర్ ఉంటున్న గదిలోకి వెళ్లాలన్న డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని బాధితులు పేర్కొన్నారు. ఇది మరీ దారుణమని బాధితులు వాపోయారు. సిబ్బంది లంచాలు తీసుకోవడం చూశాము గాని, సమస్య చెప్పుకుందామన్న డబ్బు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొనడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# అక్రమ రవాణాపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసుల అవగాహన, వాహనాల తనఖి జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసే విధంగా పోలీసులు తీసుకుంటున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు చేపట్టారు. హెల్మెట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసులు వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్నారు. వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధారణ ఆవశ్యకత పై చైతన్యం చేయడంతో పాటు రోడ్డు భద్రత నిబంధనల అమలుపై దృష్టి సారించారు. ఓవర్ లోడింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవ్ , సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రికార్డులు లేని ద్విచక్ర వాహనాలకు



ఫైన్లు వేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు. గ్రామాలలో పర్యటించి గ్రామస్తులకు సైబర్ నేరాలు బాల్యవివాహాలు డయల్ 100, వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ గ్రామాలలో గొడవలకు వెళ్లకుండా అందరూ ప్రశాంతంగా జీవించాలన్నారు. కొత్త వ్యక్తులు అనుమానాస్పద కలిగిన వారు గ్రామాల్లోకి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# అరుదైన బ్లడ్ గ్రూప్ రక్తదానం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం కు చెందిన మల్లీశ్వరి అనే గర్భవతి. డెలివరీ కోసం కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళింది. అక్కడ ఉన్న డాక్టర్లు ఆమె పరిస్థితి తెలుసుకొని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళమని చెప్పడం జరిగింది. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజి వార్డులో చేరడం జరిగింది ఇక్కడ డాక్టర్స్ డెలివరీ కోసం మల్లీశ్వరి పేషెంట్ కు అన్ని పరీక్షలు చేయగా ఆమె గ్రూప్. బాంబే. O+VEఅని నిర్ధారించారు. కాన్పు కష్టసమయాల్లో అరుదైన ఈ బాంబే బ్లడ్ గ్రూప్ కోసం డాక్టర్ శంషాద్ బేగం నీ సార్ బేగం డాక్టర్స్ అందరూ విచారించారు. ఎక్కడ దొరకని సమయంలో. ఆలంబన జనార్దన్కి తెలపడం జరిగింది. ఆలంబన జనార్ధన్ ෆ విచారించగా. వెన్నుపూస హరినాథ్ రెడ్డి సంప్రదించడం జరిగింది. గర్భవతి మల్లీశ్వరి పేషెంట్ గురించి వెన్నుపూస హరినాథ్ రెడ్డి కి చెప్పడం జరిగింది విషయం తెలుసుకున్న వెన్నుపూస హరినాథ్ రెడ్డి వెంటనే స్పందించి గవర్నమెంట్ హాస్పిటల్ కు వచ్చి అరుదైన బాంబే బ్లడ్ గ్రూప్. O+ve ఇవ్వడం జరిగింది. ఆపద సమయంలో వెంటనే స్పందించి బాంబే బ్లడ్ గ్రూప్ డొనేట్ చేసిన హరినాథ్ రెడ్డి కి మల్లీశ్వరి కుటుంబ సభ్యులు , డాక్టర్స్ కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. సభ్యులు ఆలంబన జనార్దన్ మల్లీశ్వరి కుటుంబ సభ్యులు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :**నియోజకవర్గ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం సిపిఐ తలపెట్టిన పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివాస స్థలము ఇస్తామని అలాగే ఇండ్లు నిర్మించుకోవడానికి 5,00,000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తాదని కూటమి ప్రభుత్వము అధికారంలోకి రావడానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కొంత గడువు ఇచ్చిన పేదల పట్ల నిర్లక్ష్యంగా ప్రభుత్వము వ్యవహరిస్తున్నందున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని పేదల నుంచి అర్జీలు స్వీకరించి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో ఇవ్వడానికి సిపిఐ దరఖాస్తులను నింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొని ఇల్లు లేని నిరుపేదల కోసం వారి యొక్క దరఖాస్తులను నింపి లబ్ధిదారులకు అందజేశారు. వీటన్నింటిని మార్చి మూడవ తేదీ పుట్టపర్తిలో కలెక్టరేట్ నందు అందజేయడానికి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నందున పేదల నివాస స్థలానికి కూటమి ప్రభుత్వము చెప్పిన మాట ప్రకారము నివాస స్థలాలు కొనడానికి ప్రత్యేకంగా ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని ఉద్దేశంతో ముందుగానే ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి సూచనలు చేస్తున్నామని వారు బడ్జెట్లో ఇంటి పట్టాల కోసం ఇంటి నిర్మాణాల కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీల కోసం ముందు జాగ్రత్తగా బడ్జెట్ కేటాయింపులు జరిగితే వారి యొక్క మాట ప్రకారం పేదలకు నివాసస్థల మంజూరు చేయటానికి సులభం అవుతుందని తెలిపారు. ప్రభుత్వము మా యొక్క సలహాలు సూచనలు పాటిస్తే వారు చెప్పిన మాట నెరవేర్చటానికి వీలుగా ఉంటుందని లేదంటే ప్రభుత్వం చెప్పిన ప్రకారము పేదలకు చెప్పిన మాట నెరవేర్చకపోతే పేదలతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఇంతవరకు తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టరేట్ నందు వినతి పత్రాలు మాత్రమే ఇస్తున్నామని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పేదల ఆశయాలు కొనసాగించాలని లేకపోతే పోరాటాలు చేయవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ నాయకులు చాంద్ బాషా, నరసింహులు, వెంకటేశులు కిష్టప్ప మల్లికార్జున,, లింగారెడ్డి, రామకృష్ణ, రామాంజినప్ప, ఆంజనేయులు, రంగనాథం, ఆంజనేయులు, వెంకటరమణ, ఇతర అనుబంధ సంస్థలు నాయకులు లబ్ధిదారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై వ్యవసాయ కార్మిక సంఘం రాస్తారోకో

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కరువుతో వలసలు వెళుతున్న కూలీలు, గిటుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగం, వ్యయసాయ కూలీల ఆశలపై నీళ్లు చల్లే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని మండల ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే కూడళి వద్ద గోరంట్ల-హిందూపురం ప్రధాన రహదారిపై గురువారం రాస్తారోకో చేపట్టారు. జెండాలు చేతపట్టుకుని రోడ్డుకు అడ్డంగా నిలబడి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సత్యసాయి జిల్లా వెనుకబడిన ప్రాంతమని, వలసలు, రైతలకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో కేంద్ర బడ్జెట్తో ఎంతో ఆశలు పెట్టుకున్న జిల్లా వాసులకు నిరాశ మిగిలిందని గుర్తు చేశారు. జిల్లా ప్రజానీకాన్ని నిలువెత్తు మోసం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని వెల్లడించారు. కేంద్రబడ్జెట్ కేవలం బడా పారిశ్రామిక వేత్తలకు ఉపశమనం తప్పా, పేదలకు న్యాయం చేయలేదని పునరుద్ఘాటించారు. ఆహార సబ్సిడిలు,



పేదల రాయితీలు, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉపాధిహామి నిధుల్లో కోతలు విధించారని గుర్తు చేశారు. రైతాంగం, వ్యవసాయ కూలీలు, కార్మికులను ఆదుకునే బడ్జెట్ కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అంటూ నిరసన వ్యక్తం చేశారు. అప్పటికే రోడ్డుకు ఇరువైపుల వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్థంబించిపోవడంతో ఎస్.ఐ బాలాజి నాయక్ నచ్చజెప్పి ఆందోళన విరమించేలా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యురాలు స్వర్ణ లత, కన్వీనర్ వెంకటేశులు, అంజనాదేవి, మండల నాయకులు ము త్యాలప్ప, వెంకటలక్ష్మి, నంజుండప్ప, ప్రదీప్, గంగాధర్ పాల్గొన్నారు.

## జిల్లాకు ఉపయోగం లేని

# కేంద్ర బడ్జెట్ పై సిపిఎం నిరసన



**సోమందేపల్లి, మేజర్ న్యూస్** : మండల కేంద్రం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకు ఉపయోగం లేని కేంద్ర బడ్జెట్ పై నిరసన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి రంగప్ప కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య మాట్లాడుతూ జిల్లాలో వలసలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆత్మహత్యలు జరుగుతున్న ప్రాంతం, రైతులకు గిట్టుబాటు ధరలు లేవు, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ జిల్లా అభివృద్ధికి ఏమాత్రం తోడ్పాటు అందించదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ బడా పారిశ్రామికవేత్తల బడ్జెట్ తప్ప పేదలకు న్యాయం చేసే బడ్జెట్ కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార సబ్సిడీలు, పేదల రాయితీలు, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉపాధి హామీ నిధులు లలో పూర్తిగా కోత విధించారు. కేంద్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. కార్పొరేట్లకు రుణమాఫీలు, పేదలకు నిత్యావసర వస్తువుల ధరల పెంపుదల బడ్జెట్ అని వివరించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై పునరాలోచించి వ్యవసాయం, ఉపాధి, విద్య, వైద్యం, పేదల రాయితీలు, ఆహార సబ్సిడీలు పై నిధులు పెంచాలని రాస్తారోకో ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసులు నిరసన కార్యక్రమం వద్దకు చేరుకొని నిరసన కారులకు నచ్చజెప్పి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ కార్యదర్శి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బెస్త క్రిష్టప్ప, సిపిఎం పార్టీ సభ్యులు మాబు, గంగరాజు, రవి, ఈడిగ నాగరాజు, రామాంజినేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ , గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్టానికి అన్యాయం

**-కళ్లకు గంతలు కట్టుకుని సీపీఎం, సీఐటీయూ నాయకుల నిరసన**




**ధర్మవరం మేజర్ న్యూస్:** కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారంటూ సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కళంక్లకు గంత లు కట్టుకుని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం పట్టణ కార్యదర్శి మారుతి, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణలు మాట్లాడుతూ... రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయిం పుల్లో ఆన్యాయం జరిగిందన్నారు. పోలవరనిర్మాణానికి అవసరమైన బడ్జెట్ కేటాయించాలని, రాయలసీమలోని అన్ని చెరువులకు మరమత్తులు చేపట్టి ప్రతిచెరువునునీటితో నింపాలని, ముఖ్యంగా ఆం ధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయాలన్నారు. కేంద్రం దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతి ప్రేమ చూపుతోందన్నారు. కార్మిక వ్యవస్థ నిర్వీర్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగాలు పన్నుతున్నాయన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచే బడ్జెట్ కాదన్నారు. సీఐటీయూ నాయకులు ఎల్ ఆది నారాయణ, హైదర్వలీ, హరి, వెంకటస్వామి, ఖాదర్ బాషా, వెంకటరాముడు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీనిర్వహించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలి

**-ఏఐవైఎఫ్ డిమాండ్**




**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీచేయాలని ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి సకలరాజా డిమాం డ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ...ఖాళీపోస్టులను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 9నెలలుగా గడుస్తున్నా ఇంతవరకు మెగా డీఎస్సీ కాదు కదా మినీ డీఎస్సీ కూడా ఇవ్వలేదని విమర్శించారు. రేపు జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగులకు రూ.10వేలు నిరుద్యోగ భృతి ఇచ్చేలా బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్, విజయ్,అరుణ్‌పాల్గొన్నారు

## బడుగుల ఆశాజ్యోతి నరేంద్ర సింగ్ బేడీ

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికుల్లో చైతన్యం తీసుకొచ్చి వారి హక్కులు సాధించుకోవడం కోసం నిరంతరం సామాజిక ప్రజా ఉద్యమాలు నిర్మించిన ఘనత యంగ్ ఇండియా ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నరేంద్ర సింగ్ బేడీకి దక్కుతుందని నవ్యాంధ్ర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ తెలిపారు గురువారం స్థానిక ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జరిగిన నరేంద్ర సింగ్ బేడి సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా అసంఘటిత కార్మికుల్లో చైతన్యం తీసుకురావడానికి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వ్యవసాయ కూలీల యూనియన్ ఏర్పాటు చేసి పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యలు తీర్చడానికి అహింసా పద్ధతిలో ఉద్యమాలను నిర్మాణం చేశారు. ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం. జాతీయ వికలాంగుల హక్కుల సంరక్షణ చట్టం పంచాయతీరాజ్ చట్టం తదితర అనేక పేదల ప్రయోజనకరమైన పథకాలు చట్టాలు అమలు అయ్యే విధంగా బావ సారూప్యత కలిగిన సంస్థలు రాజకీయ పార్టీలతో కలిసి ఆయన సామాజిక ఉద్యమాలు ఉద్యమాలు నిర్మించారు. ఆయన చేసిన సేవలు సూర్యచంద్రా దులు ఉన్నంతవరకు నిరుపేదలు గుర్తుపెట్టుకుని ఉంటారని కొనియాడారు. ఈ సంస్మరణ సభలో యంగ్ ఇండియా ప్రాజెక్ట్ వ్యవస్థాపకులైన నరేంద్ర బెది సతీమణి శ్రీమతి సోనియా బేధి, కుటుంబ సభ్యులు యంగ్ ఇండియా ప్రాజెక్ట్ సీనియర్ ప్రతినిధులు కృష్ణమూర్తి, వెంకటస్వామి, బలరాం రాజారెడ్డి, క్రిష్టప్ప, నరసింహులు, బద్రిస్ భానుజా, వెంకటేశులు, రామాంజనేయులు, కేశవయ్య, బక్షు టింబక్టు బబ్లు, మేరీ, రాప్తాడు నరసింహులు, స్వర్ణాంధ టౌన్ ఫెడరేషన్ అధ్యక్షురాలు అశ్వత్తమ్మ, చిత్తూరు నందగోపాల్, మదనపల్లి, భక్తుర్వలి, బహుజన చైతన్య వేదిక కన్వీనర్ శివరామకృష్ణ, సిపిఐ పెనుకొండ నియోజకవర్గం నాయకులు శ్రీరాములు, స్థానిక డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, కార్పెంటర్లు మెకానికులు, కార్మికులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆటోను ఢీ కొన్న కారు - ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

పామిడి, మేజర్ న్యూస్ మండలంలోని గజరాంపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ఆటోను కారు ఢీ కొనడంతో ఆటో డ్రైవర్కు తీవ్రగాయాల య్యాయి. పోలీసుల వివరాల మేరకు... అనంతపురం నుంచి రంగు డబ్బాలతో ఆటో గుత్తికి బయలుదేరిం దన్నారు. ఆటో వెనకాల వస్తున్న కారు డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఆటోను ఢీ కొట్టాడన్నారు. ఈ ఘటనతో ఆటో బోల్తా పడి రంగు డబ్బాలు రోడ్డుపై పడడంతో రంగు రోడ్డుపాలయ్యిం దన్నారు. దీంతో రూ.1.5 లక్ష నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. క్షతగాత్రుడు ఆటో డ్రైవర్ రామకృష్ణకు హుటాహుటిన పామిడి ప్రభు త్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్సకు అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- విద్యా రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.**

**- పిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర**



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం మూడవ జిల్లా మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా రేవలేషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం చేరుకుంటున్న విద్యార్థులకు ఉండవలసిన తల్లికి వందనం గాని స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ, చైతన్య విద్యాసంస్థ లతో పాటు అనేక విద్యాసంస్థలలో ప్రతి నిత్యం ఏదో ఒకచోట విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆత్మహత్యల పై సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అద్దె భవనాల్లో నడుస్తున్నటువంటి హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. అనంతరం సత్యసాయి జిల్లా నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది .జిల్లా అధ్యక్షుడు నంద కిషోర్, కార్యదర్శి అకిదనందన్, ఉపాధ్యక్షులను కేశవ నాయకులు ఇమ్రాన్,జస్వంత్,నవాజ్ పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల చట్టం పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎస్ఐ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా శాఖ, ఆధ్వర్యంలో ఇటుకుల పల్లి ఎస్ఐ వై. విజయ్ కుమార్ ని కలవడం జరిగింది. వై విజయ్ కుమార్ తో ఆర్పీడబ్ల్యుడి యాక్ట్ ది రైట్ సాఫ్ట్ పర్సన్స్ విత్ డిసేబులిటీ వైకల్యం గల వ్యక్తుల హక్కుల చట్టం 2016, తెలుగు అనువాద0 పుస్తకాన్ని,సార్ తో ఆవిష్కరించడం జరిగింది . వైకల్యం గల వ్యక్తుల హక్కుల చట్టం రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబులిటీస్ ఆర్ పి డబ్ల్యు డి 2016 తెలుగు అనువాదం పుస్తకాన్ని ఎస్ఐ విడుదల చేశారు. సార్ కి ఈ పుస్తకం యొక్క విధి విధానాలను వివరించడం జరిగింది. ఈ ఆర్ పి డబ్ల్యూ డి చట్టం 2016 సంవత్సరంలో భారత పార్లమెంట్లో ఆమోదించారు. 2016 డిసెంబర్ 30వ తేదీ నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ద్వారా వికలాంగులకు రిజర్వేషన్ మూడు నుంచి నాలుగు శాతానికి పెచింది. ఈ చట్టంలో 21 రకాల వికలాంగులుగా వర్గీకరించింది. ఈ చట్టంలో ఉన్న 91(A) సెక్షన్ గురించి ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సెక్షన్ 91(A) ప్రకారం ఏ వికలాంగ వ్యక్తినైనా కించపరిచే ఉద్దేశంతో ఏ స్థలంలోనైనా బహిరంగంగా నైనా ఉద్దేశపూర్వకంగా అవమానించిన, భయపెట్టినా, దాడి చేసిన అగౌరవ పరిచే ఉద్దేశంతో దాడి లేదా బల ప్రయోగం చేసినా, వైకల్యం గల మహిళ మాన మర్యాదలను భంగపరిచిన అలాంటి వారికి కనీసం 6 నెలల నుండి 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా కూడా వదించబడుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు షఫీ మరియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రసూల్, ఎస్కే యూనివర్సిటీ వికలాంగ నాయకుడు కాలాపరెడ్డి పాల్గొన్నారు.



# ప్రభాకర్‌వి.. నకిలీ డ్రామాలు మా భూమిని కాజేయాలని చూస్తున్నాడు..

- రక్షణ కల్పించాలని మీడియా ఎదుట వాపోయిన దంపెట్ల రవి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తమ భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లను ఆధారం చేసుకుని జి.ప్రభాకర్ మీడియా ఎదుట వచ్చి మాట్లాడటం సరికాదని, నీ నకిలీ డ్రామాలు ఆపాలని బాధితుడు దంపెట్ల రవి పేర్కొన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దంపెట్ల రవి మాట్లాడుతూ.. నకిలీ డాక్యుమెంట్లుతో జి.ప్రభాకర్ అనే వ్యక్తి తన భూమిని కాజేయాలనే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి 409, 429-1, 429-2 సర్వే నంబర్ గల భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో డైరెక్టర్‌గా ఉన్న ప్రభాకర్.. నకిలీ డాక్యుమెంట్ సృష్టించి తన భూమిని ఇతరులకు సేల్ అగ్రిమెంట్ చేశారని ఆరోపించారు. ప్రభాకర్‌ది రైతులను మోసం చేసిన నీచ చరిత్ర ఉందన్నారు. నా భూమి వ్యవహారానికి సంబంధించి 2020లో కియా పోలీసుస్టేషన్‌లో కూడా ఎఫ్ఐఆర్ (03/2020) కూడా చేయడం జరిగిందన్నారు. 2019లో స్టాంపులు (సీఎల్ 176468, 176470, ఏకే 436892, 436893, 436894, 436896) తీసుకొని, 2018లో తీసుకున్నట్టు సృష్టించారన్నారు. నా భూమిని తనకు తెలియకుండా నిఖిల్‌నాథ్ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డికి సేల్ అగ్రిమెంట్ చేశారన్నారు. వారి మీద కూడా కేసు నమోదు



చేశారన్నారు. ఇలాంటి నీచమైన వ్యక్తిత్వం ఉన్న ప్రభాకర్.. ఆపదలో ఉన్న వారికి సహాయం అందించే ఆదినారాయణ యాదవ్ గురించి మాట్లాడటం సరైంది కాదన్నారు. ఒక బీసీ నాయకుడు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగనీయకుండా అగ్రవర్ణ నేతల్కెన పల్లె రఘునాథరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి అండతో ప్రభాకర్ నిరాదరణ ఆరోపణలు చేస్తున్నారన్నారు. అక్కడి రెవెన్యూ, పోలీసు అధికారులను ఈ నేతలు లోబర్చుకుని తమపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. తమ భూమి వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నందున అధికారులు జోక్యం చేసుకోకుండా చూడాలని మీడియా ముఖంగా సత్యసాయి జిల్లా జడ్జి, కలెక్టర్, ఎస్పీలకు విన్నవించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని దంపెట్ల రవి విజ్ఞప్తి చేశారు.

# ప్లకార్డులతో సిపిఎం నాయకుల నిరసన

కదిరి, మేజర్ న్యూస్:పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం నాయకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కదిరి పట్టణ కార్యదర్శి జి.యల్. నరసింహులు మాట్లాడుతూ ప్రజల్లో కొనుగోలు శక్తి బాగా తగ్గిపోయిందన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరగడానికి కావలసిన చర్యలు ఈ బడ్జెట్ లో లేవన్నారు. ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీ లివ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం తీవ్ర అభ్యంతరకరం అన్నారు. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. ఆహార సబ్సిడీ, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమం పై పెట్టిన ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయిందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు అదనంగా కేటాయించలేదు. ధరల పెరుగుదల, జిఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికవర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించింది. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ వ్యతిరేకిస్తూ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రజల్లోకి తీసుకెళ్ళా లని వామపక్ష పార్టీలు నిర్ణయించామన్నారు. వృద్ధాప్యపు పెన్షన్లు,ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాల కోసం కేంద్ర కేటాయింపులు పెంచాలి. ఆరోగ్య రంగానికి కేటాయింపులను



జిడిపిలో 3 శాతానికి పెంచాలి. విద్యా రంగానికి జిడిపిలో ఆరు శాత ానికి కేటాయింపులు పెంచాలి.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీ పెంచాలి.ఎస్సి, ఎస్టీ రంగా లకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులు గణనీయంగా పెంచాలి. వీటిల్లో ఐసిడిఎస్‌కు కూడా కేటాయింపులు పెరగాలి. అలాగే స్కీమ్‌వర్కర్లకు ఇచ్చే గౌరవ వేతనాల్లో కేంద్రం వాటాను పెంచాలి.రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలి. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా నిధులను గణనీయంగా పెంచాలి. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్‌చార్జీలను రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు బాబ్జాన్, శాంతిబాయి, జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, ఫాజిల్, ఆంజనేయులు, హేమవతి, రెడ్డమ్మ, మున్ని, ఆదిలక్ష్మి, తిరుపాల్, బాలక్రిష్ణ, జనార్ధన్ పాల్గొన్నారు.

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని సింగనమల నియోజకవర్గం నార్పల మండలం రంగాపురం లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసు కుంది. వ్యవసాయ పొలానికి సంబంధించి జరిగిన అంశంలో ఇరువర్గాలు దాడికి పాల్పడ్డాయి. ఈ ఘర్షణలో రంగాపురం గ్రామానికి చెందిన రామానాయుడు, బొందలేడు గ్రామానికి చెందిన సుదర్శన్ అనే ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ా గాయపడిన ఇద్దరిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి నార్పల పోలీసులు కేస దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మహ దేవ నగర్ లో మొహమ్మద్ రఫీ (30) అనే వ్యక్తి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసు కుంది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు. సంఘటనకు సంబంధించి పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.



## వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న బండి

రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. గురువారం అయన ఆ సంక్షేమ సేవా సమితి కోశాధికారి బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలసి రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు తెలిపారు. రాయదుర్గం మార్కెట్ యార్డ్ ఉద్యోగి బోయ ఈశ్వర్ దంపతుల ఆహ్వానం మేరకు పట్టణంలోని చిందనూరు కళ్యాణమండపంలో నిర్వహించిన తన కుమార్తె శృతిలయ, అజిత్ కుమార్ వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తప్ప, మిత్రులు న్యాయవాదులు లోకానంద, సూర్య జాన్సన్ పాల్గొన్నారు.






## జర్నలిస్టుపై జరిగిన దాడిని ఖండించిన ప్రజా సంఘాలు

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండలం మనేసముద్రం వద్ద సీనియర్ జర్నలిస్టు ప్రశాంత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రజాసంఘాల నాయకులు గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయాలు అక్రమాలను వెలికి తీసే జర్నలిస్టుల పైనే దాడులు చేస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటని, తాను పాత్రికేయుడనని చెప్పినప్పటికీ జర్నలిస్ట్ అయితే ఏంటి, ఎవరైతే ఏంటి అని అహంకారంతో ధనబలంతో దురుసుగా ప్రవర్తించి భౌతిక దాడులకు పాల్పడిన శ్రీపతి ట్రేడర్స్ యజమాని జీవన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఇలాంటి సంఘ విద్రోహ శక్తుల పై రౌడీ షీటర్ తెరచి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసు అధికారులపై ఉన్నదన్నారు. పైపు కొనుగోలు చేయడానికి వచ్చిన జర్నలిస్టు పై అమర్యాద తో మాట్లాడి నానా మాటల తో దుర్భసలాడి భౌతిక దాడులకు పాల్పడిన జీవన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేయని పక్షంలో ప్రజాసంఘాలన్ని ఏకమై జర్నలిస్టుకు అండగా ఉంటూ దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్. పి రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాబావలి, జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి రమణ, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జూనియర్ అడ్వకేట్ ఈశ్వర్,మధు, రామంజి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రోద్బలంతో నా కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేశారు

### - సత్యసాయి భక్తుడు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రోత్బలంతో నా భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని గురువారం ఉదయం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో రాష్ట్ర రెవిన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియాకు సత్యసాయి భక్తుడైన తాన్సేన్ సింగ్ రాంప్రకాష్ ఫిర్యాదు చేశారు. కొత్తచెరువు మండలం తిరుమలదేవరపల్లి గ్రామ పొలంలో సర్వే నంబర్ 153లో 9.68 ఎకరాల తన భూమిని కడప జిల్లా అంబాకపల్లిలో నివాసముంటున్న గుమ్మన మహేశ్వర్ రెడ్డి తన భూమిని కబ్జా చేసి నకిలీ పత్రాలను సృష్టించి ఆక్రమించారని వాపోయారు. వీరికి స్థానికంగా తలమర్లలో వుంటున్న శ్యాంసుందర్ రెడ్డి మరికొందరు వ్యక్తులు సహాయం చేస్తూ ఈ నకిలీ పత్రాలను సృష్టించడం జరిగిందని విన్నవించుకున్నారు. తాన్సేన్ సింగ్ తానే అంటూ ఓ దొంగ వ్యక్తిని సృష్టించి ఒరిజినల్ పత్రాలు పోయాయని చెప్పి అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. తన సంతకమును సైతం ఫోర్జరీ చేసి పత్రాలను సృష్టించడం జరిగిందన్నారు. ఈ నకిలీ పత్రాలలో తన ఆధార్ కార్డు కాకుండా, దొంగ తాన్సేన్ ఆధార్ కార్డును పెట్టి ఓనర్ గా సృష్టించి రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. తన ఆస్తికి సంబంధించిన పాసుబుక్కు, ఒరిజినల్ పత్రాలు, ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు అన్ని తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఇది ఇప్పుడు కోర్టులో ఉన్నదని తెలిపారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి తన ఆస్తి తనకి దక్కేలా సహాయం చేయాలన్ సిసోడియాను కోరారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మను ఆహ్వానం పలికిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 26వ తేదీన లేపాక్షి నందు జరుగు



మహాశివరాత్రి ఉత్సవాలకు హిందూపురం స్థానిక వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపికమ్మను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ జేబీవుల్లా, కౌన్సిలర్లు- మహేష్ గౌడ్, దాదా పీర్, రామచంద్ర, మల్లికార్జున వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆప్కాస్‌ను తొలగిస్తే కార్మికులకు తీవ్ర నష్టం

### - కలెక్టర్‌కు వివరించిన ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆప్కస్ వ్యవస్థను తొలగిస్తే రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఆప్కాస్ వ్యవస్థను యధావిధిగా కొనసాగించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆప్కాస్ వ్యవస్థను తొలగిస్తారని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతుండడంతో, కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర భయాందోళనకు, ఉద్యోగ భద్రత పోతుందని ఆందోళనకు గురవుతున్నారని కలెక్టర్ కు వివరించారు. ఆప్కాస్ వచ్చినప్పుడు నుంచి కార్మికులకు ప్రతినెల సక్రమంగా జీతాలు అందుతున్నాయని, మరల ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తే కార్మికులకు జీతాలు సక్రమంగా అందవని, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్ కు వివరించారు. ఔట్సోర్సింగ్ వ్యవస్థలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబ కుటుంబ సభ్యులకు పోస్టులు ఇవ్వాలని కూడా కలెక్టర్ ను వారు కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఆప్కాస్ వ్యవస్థను తొలగించి ఆలోచన ప్రభుత్వం లో లేదని, కార్మికుల ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఔట్సోర్సింగ్ కార్మికుల కుటుంబ సభ్యుల పోస్టులకు సంబంధించిన ఫైలు కూడా త్వరలోనే క్లియర్ చేసి ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీ .తిరుపాలు, జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు సి వెంకటేశులు ,ఎస్ వెంకటేశులు,జే పెద్దన్న, ఎం రామాంజనేయులు, ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు,ట్రెజరర్ ఓబులేసు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు?



గుత్తి, మేజర్ న్యూస్ : మునిసిపాలిటీ పరిధిలోని వార్డుల్లో అభివృద్ధి పనులు ఏమాత్రం జరగడంలేదని సమస్యలను అధికారులు పరిష్కరించని పక్షంలో కౌన్సిల్ సమావేశానికి గైహాజరవుతామని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బి.వరలక్ష్మి తో పాటు పలువురు సభ్యులు ఆరోపించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభ మందిరంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ డి. వన్నూరుబి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి. వరలక్ష్మి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వెంకటరమణ, ఎన్.ఫారూక్ వి.వరద రాజులు, ఖాజా ఖాన్, షేక్ నజీర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ఏ వార్డుల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదనే సమావేశాలకు ఏందుకు నిర్వహిస్తున్నారని వారు అన్నారు. అరకొరగా కౌన్సిలర్లు హాజరవుతున్నారని చెప్పారు. ఇకపై తాము కూడా హాజరుకామని కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఖాళీ స్థలాలకు పన్నులు విధిస్తున్న అధికారులు, పట్టా స్థలాలపై నిర్మించుకున్న గృహాలకు ఎందుకు పన్నులు వసూలు చేయడం లేదని కౌన్సిలర్ వి. వరదరాజులు ప్రశ్నించారు. తమ వార్డులోనే తురకపల్లె రోడ్డు పక్కన సిసి రహదారి ధ్వంసం అయిందని పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని కౌన్సిలర్ రమణ అన్నారు. పలుమార్లు సమావేశాల దృష్టికి తెచ్చిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. జబ్బార్ మియా, మేనేజర్ పి. రాంబాబు,డిఇ హేమచంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, ఆర్ఓ సంతోష్ కుమార్, ఆర్ఐ షేక్షావలి,రవికిరణ్ పాల్గొన్నారు.

## అనంత రెడ్ డ్రాప్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలకు ప్రోత్సాహం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో పేద ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలకు ఐఎంఎం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లలిత కళ పరిషత్ హాలులో అనంత సర్వీస్ ఐకాన్ అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంత రెడ్ డ్రాప్స్ ఛారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను, కరోనా సమయంలో అందించిన సేవలను ప్రజలు చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ , ఐ ఎమ్ ఎమ్ ఆర్గనైజషన్ అధ్యక్షులు బాషా, ఇతర వక్తలు కొనియాడారు. వారి చేతుల మీదుగా ట్రస్ట్ చైర్మన్ సర్దార్ వలి ని ,సహాయ కార్యదర్శి పవన్ సాయిని,మొహమ్మద్ ని,ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాబా అలీ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ఆర్ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

### - ప్రారంభించిన వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ పరిధిలోని మోతుకుపల్లి వద్ద వైసిపి నాయకులు షబ్బీర్, గుడ్డుం దాదాపీర్, షాహిద్, థౌసిఫ్, ఇర్ఫాన్, నాయాజ్ తదితరుల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో 20 జట్లు పాల్గొననున్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన వారికి విన్నర్ ప్రైజ్ రూ.30,000లు మరియు ఫైనల్ లో ఓడిన జట్టుకు రు.20,000లను వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జబిఉల్లా, నాయకులు మోతుకపల్లి లక్ష్మినారాయణ, మహేష్ గౌడ్, న్యాత రెడ్డి, సడ్లపల్లి శబరీష్ రెడ్డి, ఫారూక్, అయూబ్ బేగ్, షేక్ బాబాజాన్, నవీన్ రెడ్డి, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు నిధులు కేటాయించాలని నిరసన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని సుందరయ్య కాలనీలో సిఐటియు నాయకులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాయలసీమ సత్యసాయి జిల్లాలకు నిధులు కేటాయించాలని విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పెడబల్లి బాబా, వివిరమణ, సిపిఎం మండల కన్వీనర్ కుళ్లాయ ప్పలు నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆహార సబ్సిడీని పెంచాలి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి, బీమా రంగంలో ఎఫ్డిఐలను ఉపసంహరించుకోవాలి, ఉపాధి హామీ పనికి నిధులు పెంచాలి పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టాలి,ఆరోగ్య రంగానికి జిడిపి లో 3శాతం పెంచాలి. విద్యా రంగానికి జిడిపిలో 6 శాతం కేటాయింపులు పెంచాలి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి. ఈ కార్యక్రమంలో అంజి. నారాయణ, నరసింహులు, అద్దాల నరసిం హులు, కృష్ణ కాంతమ్మ, నరసమ్మ చిన్నమ్మ, కాళ్ళ గంగ, అలివేలమ్మ, రామంజప్ప, మంజునాథ్, రామచంద్ర, శీను, సుధాకర, అంజి. రాముడు. కిష్టమ్మ, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.






















## సమస్యల పరిష్కారంపై సానుకూల స్పందన

రాయదుర్గం, మేజర్ న్యూస్: అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై గత నెల లో ఇచ్చిన మెమొరాండంపై స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ జె.ఏ శ్రీనివాస్ రావు గురువారం సానుకూలంగా స్పందించినట్లు ఏపీ పీటీడీ (ఆర్టీసీ) నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో ప్రెసిడెంట్ మరియు కార్యదర్శి జిలాన్, హెచ్ టీ స్వామి తెలిపారు. చర్చలకు ఆహ్వానించి, తన చాంబర్ లో యూనియన్ నాయకులతో అన్ని సమస్యలపై కూలంకుశంగా చర్చించి, సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ చర్చల్లో వారితో పాటు గ్యారేజి కార్యదర్శి సతీష్ కుమార్, ప్రెసిడెంట్ దాదు పీరా, సీసీఎస్ డెలికేట్ ఈ నాగరాజు, డిపో ట్రేజరర్ కె. యోగేంద్ర కుమార్ మరియు తిమ్మరాజు, చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇంచార్జి ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## 27న వేలంపాట

కదిరి, మేజర్ న్యూస్ : మార్చి 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కదిరి పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ తిరు వీధుల్లో దుకాణాల రుసుములు వసూలు చేయుటకు గాను ఈనెల 27న సాయంత్రం నాలుగు గంటలకు మున్సిపల్ కార్యాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొన్న తెలిసినవారు 3,50,000 ధరావత్తు చెల్లించి పాల్గొన వచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

## 22న మండల సర్వసభ్య సమావేశం

కదిరి రూరల్, మేజర్ న్యూస్: ఈనెల 22వ తేదీ కదిరి రూరల్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పోలప్ప తెలిపారు. మండలం లోని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## శ్రీవారి నిత్య అన్నదాన పథకానికి రూ. 10. లక్షల విరాళం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు లోని మార్తహళ్లి నివాసి రమేష్ రెడ్డి, చంద్రిక కుటుంబ సభ్యులు రూ 10 లక్షలు విరాళంను ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డికి అందజేశారు. అనంతరం దాతను ఆలయ ఈవో అభినందనలు తెలుపుతూ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి, దాతకు స్వామివారి ప్రసాదాలు అందజేయడంతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందించి శేష వస్త్రం కప్పి సన్మానించడం జరిగింది.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ప్రజా వ్యతిరేక విధంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉందంటూ సిపిఎం నాయకులు వివి రమణ, శివన్న రైతు లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు అన్యాయం జరిగేలా ఉందని ముఖ్యంగా రైతులకు ఇలాంటి ప్రయోజనం లేదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్ట బద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం తాసిల్దార్ కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివన్న, రమణ, శ్రీనివాసులు, ఆదెప్ప, వెంకటేశు తదితరులు పాల్గొ న్నారు.

## 22న అనంతలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి తరలిరండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల 22 న అనంతపురంలోని గుత్తి రోడ్డు లో ఉన్న బల్లా కన్వెన్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతారని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు మాదిగ తెలిపారు. గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ఆయన ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమీషన్ నివేదికను త్వరగా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 24 నుండి జరుగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి, ఆమోదించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడం వల్ల రాబోయే విద్యా సంవత్సరంలో మాదిగ, ఉప కులాలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హెచ్ బి హరిగోపాల్, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎంఎస్పి సీనియర్ నేత పెద్దిరాజు, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బానాసి శీనా, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. రమేష్, మాదిగ మహిళా నాయకురాలు జగ్గుల స్వతంత్ర కుమారి, కొమ్మూరి సునీత,బుడగ జంగాల నేత అంజి, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మంజు, శింగనమల ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపితోనే నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతి..

### - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం వెల్లడి



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి సాధ్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజక వర్గం ఆత్మకూరు మండలం వద్ద నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ఆయన కార్పొరేషన్ డైరెక్టర్ లు, నాయిబ్రాహ్మణ సంఘాల నాయకులతో కలసి సందర్శించి భవన నిర్మాణాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం బీసీ భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను నిర్మిస్తే వాటిని పక్కనపెట్టి వైసిపి ప్రభుత్వం బీసీలపై తనకున్న వ్యతిరేకతను బయట పెట్టుకునిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా తీవ్ర నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు 2024లో ముఖ్యమంత్రి అయిన వెంటనే బీసీల అభ్యున్నతి కోసం బడ్జెట్లో రూ 39 వేల కోట్లను కేటాయించారని తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడానికి చర్యలు చేపడుతున్నారని చెప్పారు. నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ, కళ్యాణ మండపం నిర్మాణం కావాలని వినతి పత్రం ఇచ్చారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆనంద్ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కార్పొరేషన్ డైరెక్టర్లు ఆదినారాయణ, కొండన్న, రామాంజనేయులు, సీఎం రాజు, సద్దాం అప్ప రామకృష్ణ, కోడేరు నాగరాజు, తిమ్మప్ప, వెంకటేశు, నారాయణప్ప, పుల్లన్న, నీలకంఠ, సతీషు, ఆరవేటు రాజు , మురళి వివిధ నాయి బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ ప్రియతమ నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రుద్రకోటి సదాశివం ని కార్పొరేషన్ డైరెక్టర్లు, నాయీ బ్రాహ్మణ సంఘాల నేతలు శాలువా కప్పి, పూలమాలలు వేసి పుష్పగుచ్చాలు అందించి సన్మానించారు.

## మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఖాళీలన్నిటిని గుర్తించి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, గ్రూప్ 1 3 పోస్టులు ఏపీపీఎస్సీ ద్వారా ఇయర్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి ప్రైవేటీకరణను విరమించుకోవా లన్నారు. కడప హుక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏ ఐ వైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేషు, జిల్లా నాయకులు ధను, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసు నమోదు

కదిరి,మేజర్ న్యూస్:పట్టణంలోని కస్తూరిబాయి వీధిలో నివాసముంటున్న సంపంగి భాస్కర్ అనే వ్యక్తిపై సిట్టింగ్ కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. నిజాంవలి కాలనీలో ఉంటున్న షేక్ పారూక్ సోదరుడు ఓ కేసులో అరెస్టు కాబడి రాజమండ్రి జైల్లో ఉన్నారని, జామీను దారులు, న్యాయవాది ఏర్పాటు చేస్తాను అని చెప్పి తనను నమ్మించి 70 వేలు డబ్బు తీసుకొని తనను మోసం చేసినట్లు సంపంగి భాస్కర్ ఇలా చేయడంతో చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## మహాసభ గోడ పత్రికలు ఆవిష్కరణ



తనకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 2న ధర్మవరంలో ప్రథమ కౌన్సిల్ మహాసభకు ఉద్యోగ స్తులందరూ తరలి రావాలని..మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం గురువారం కౌన్సిల్ మహా సభకు ఉపాధ్యక్షులు ముసల్ రెడ్డి, తహసిల్దార్ శోభా సువర్ణమ్మ చేతుల మీదుగా గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ మహాసభ కు ఉపాధ్యక్షుడు ముసల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎంపీడీవో రెడ్డప్ప, డాక్టర్ సులోచనలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వీఆర్వోలు, సర్వేయర్లు, వైద్యులు, కాంట్రాక్టు ఉద్యోగులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ఒప్పంద పత్రాలు అందజేత



కదిరి, మేజర్ న్యూస్: పిఎం సూర్య గార్ ముఫ్త్ బిజిలి యోజన పథకం లో భాగంగా గురువారం పట్టణంలోని లింగాల జగన్నాథ, పట్నం లక్ష్మి 3 కె డబ్ల్యూ ఎస్ రూఫ్టప్ సోలార్ ఇన్స్టలేషన్ చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా కదిరి డివి జన్ ఏఈ చెన్న కృష్ణయ్య పరిశీలించారు. అలాగే వినియోగ దారుడికి ఒప్పంద పత్రాన్ని అందచేయడం జరిగింది. 3 కె డబ్ల్యూ ఎస్ సోలార్ వేసుకోవడం 78000/- ద్వారా సబ్సిడీ వస్తుంది అని,సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ సోలార్ ఇన్స్టాల్ చేసుకోవాలని జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ ఏఈ చెన్న కృష్ణయ్య ,లిఖిత్ కుమార్ రెడ్డి, వెండర్ ఎల్ ఎస్ అల్లాబకాశ్, షాబాజ్ పాల్గొన్నారు.



## కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయానికి కెనరా బ్యాంక్ వితరణ...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తాదులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కెనరా బ్యాంక్ చేయూతని అందించింది. సిఎస్ఆర్ గ్రాండ్ ద్వారా రూ. లక్ష రూపాయలు విలువ చేసే 3 కెన్ స్టార్ కూలర్స్, 3 ఫెడస్టల్ ఫ్యాన్స్, 6 వాల్ ఫ్యాన్స్, 2 సీలింగ్ ఫ్యాన్లను ఆలయ ఈవో సాకే రమేష్ బాబుకు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ రాహుల్, డిఎం శరణ్ కుమార్, సిబ్బంది నరేంద్ర చౌదరి, ఎర్రి స్వామి, డి. రాజు, వేణు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చౌక బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికారుల దాడులు

### - ఐచర్ వాహనం సీజ్



కనేకల్లు మేజర్ న్యూస్ : అనంతపురము ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి అయిన వై బీ పీ టి ఏ . ప్రసాద్ వారి ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలసి విజలెన్స్ అధికారులు కనేకల్ మండల కేంద్రంలో నెంబరు గల ఐచర్ వాహనమును తనిఖీ చేసి కర్ణాటక రాష్ట్రము పావగడకు అక్రమ రవాణా చేయుటకు సిద్ధముగా ఉంచిన 130 క్వింటాళు 270 బస్తాలు చౌక బియ్యాన్ని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు . బియ్యంతో పాటు లారీని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించారు. బియ్యం యజమాని కనేకల్ కు చెందిన బసవరాజు, డ్రైవర్ వేణుగోపాల్ ను అరెస్టు చేశారు. ఈ దాడులలో అనంతపురం విజిలెన్స్ సిఐ కే శ్రీనివాసులు, కనేకల్ మండలం డి సి టి ఓ సురేష్ కుమార్, సి ఎస్ డి టి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో నూతన నియామకాలు చేపట్టాల్సిందే

### - మెజారిటీ సంఘానికి గుర్తింపు పునరుద్ధరించాల్సిందే..
### - దేశవ్యాప్తంగా ఒక్క గంట ఎల్ఐసి సిబ్బంది సమ్మె జయప్రదం
### - సమ్మె సందర్భంగా వివిధ ఉద్యోగ సంఘాల నేతలు



తాడిపత్రి మేయర్ న్యూస్: ఎల్ఐసి లో గత ఏడేండ్లలో 15 వేల మంది ఉద్యోగులు తగ్గిందని, సంస్థ కోసం పాలసీదారుల కోసం తక్షణం నూతన నియామకాలు చేపట్టాల్సిందేన ని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం తాడిపత్రి లి కార్యదర్శి రాము డిమాండ్ చేశారు.పట్టణంలోని సంస్థబ్రాంచ్ కార్యాలయం ఎదుటబ్రాంచ్ అధ్యక్షుడు శ్రీ సురేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన లిఒక గంట దేశవ్యాప్త సమ్మెలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఇన్సూరెన్స్ రంగం రూపురేఖలు మారిపోతున్న దశలో, నూతన తరం పాలసీదారుల ఆకాంక్షల మేరకు పనిచేయాలంటే ఉన్నత విద్యావం తులైన, హైటెక్ పరిజ్ఞానం ఉన్న యువత నూతన ఉద్యోగులుగా నియమించుకోవాల్సిన అవసరం ఎల్ఐసి కి ఉందని అన్నారు. జవాబుదారీతనం లేని ఔట్సోర్సింగ్ స్థానంలో రెగ్యులర్ నియామకాలే పరిష్కారమన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతి ఏటా ఎల్ఐసి లో అవసరమైన మేరకు నియామకాలు చేపట్టాలన్నారు. దేశంలో ఉన్న 80 శాతం ఎల్ఐసి సిబ్బందికి ప్రాతినిధ్యం వహిస్తున్న తమ సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) కు గుర్తింపు పొందిన సంఘంగా హోదాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సంస్థ కోసం, పాలసీదారుల కోసం, సిబ్బంది కోసం విషయాల దృక్పథంతో పనిచేస్తున్న అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం భారత కార్మికోద్యమ చరిత్రలో ఆదర్శప్రాయమైనదని, ఆ సంఘానికి గుర్తింపు పునరుద్ధరించడమంటే సంస్థలో ప్రజాస్వామిక సాంప్రదాయాలు నిలపడమేనని, అలాగే నూతన నియామకాలు కూడా చేపట్టాలని లిబ్యాంకు ఉద్యోగుల సంఘాలు సంఘీభావం వ్యక్తం చేశారు. అలాగే సంస్థలోని వివిధ తరగతుల సంఘాల నాయకులు సునీల్ కుమార్ లి మాట్లాడుతూ బలమైన ఎల్ఐసి మాత్రమే బలమైన దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైనదని, ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఎల్ఐసి యాజమాన్యం ఏకపక్ష ధోరణులు మాని ప్రజాస్వామికంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో యూని యన్ల నాయకులు రామసుబ్బారెడ్డి,భారత్,వినోద్ కుమార్, సంబశి వారెడ్డి, మహర్షి తదితరులు పాల్గొన్నారు.